జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం 9 ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 213 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## అడవి తల్లి ఒడిన
# జన సైనికుడు


గిరిజనుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఆశయం

2018లో ఈ ప్రాంతంలో రోడ్ల పరిస్థితి చూసి ఆవేదన చెందా

వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఏజెన్సీ అభివృద్ధి కోసం రూ. 92 కోట్లు ఖర్చు

కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రూ. 1,005 కోట్లు మంజూరు

అడవితల్లి బాట కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**డుంబ్రీగూడ**

అడవినే నమ్ముకున్న గిరిపుత్రుల గురించి మనసుతో ఆలోచిస్తాం. వారి అభివృద్ధి, అభ్యున్నతి కోసం నిత్యం తపిస్తాం. మాకు ఓట్లు, సీట్లు ముఖ్యం కాదు. గిరి పుత్రుల సంపూర్ణ అభివృద్ధి, జీవనశైలి పెంపుదల ముఖ్యం' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో గిరిజనుల అభివృద్ధికి రూ. 92 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే రూ.1005 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కేవలం మాటలు చెప్పి శంకుస్థాపన ఫలకాలు వేసి వెళ్లిపోవడం కాదని, వారం రోజుల్లోనే పనులు మొదలయ్యేలా, సకాలంలో పనులు పూర్తయ్యేలా చూసే బాధ్యతను తీసుకుంటామని పునరుద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన గ్రామాల అనుసంధాన రోడ్లను నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో చేపట్టిన "అడవితల్లి బాట" కార్యక్రమాన్ని సోమవారం అరకు నియోజకవర్గం, డుంబ్రీగూడలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రారంభించారు. రూ. 1,005 కోట్లతో గిరిజన గ్రామాలను కలుపుతూ నిర్మించబోతున్న 558 రోడ్లకు సంబంధించి మొదటి దశలో పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. అడవితల్లి బాట కార్యక్రమం గిరిజన గ్రామాల రూపురేఖలు మార్చే వరకు నిరంతరం కొనసాగనుంది.

ఈ కార్యక్రమానికి శంకుస్థాపన అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. నేను మాటమీద నిలబడే మనిషిని. గిరిజనులు అంటే ఓట్లు.. సీట్లు అని ఎప్పుడూ చూడను. అడవి అంటే నాకు ప్రాణం. పచ్చని చెట్లను చూస్తే మనసు పులకిస్తుంది. అడవిని నమ్ముకుని బతికే గిరిబిడ్డల బతుకులను చూస్తే ఆవేదన కలుగుతుంది. 2018 పోరాట యాత్ర సమయంలో అరకులో వారం రోజుల పాటు పర్యటించాను. ఆ సమయం లో అడవి బిడ్డల కోసం ఏదైనా చేయాలని బలంగా సంకల్పించాను. వీరి వెతలు తీర్చేందుకు అధికారం ఉంటే బాగుంటుందని, గిరిపుత్రుల కోసం అధికారం ఇవ్వమని దేవుళ్లను కోరాను. అనుకున్నట్లే ప్రజలు బలమైన నమ్మకంతో 164 సీట్లు కూటమికి కట్టబెట్టి అధికారంలో నిలబెట్టారు.





## మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకుంటా,

భారీ మెజార్టీ ఇచ్చి నా గౌరవం నిలబెట్టారు

జూన్ నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు

మనఇల్లు -మన లోకేష్ కార్యక్రమంలో మంత్రి లోకేష్

**మంగళగిరి**

భారతదేశంలోనే మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని అందుకు ప్రజలందరి సహకారం కావాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు %-% మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో సోమవారం తాడేపల్లి మండల పరిధిలోని పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం ప్రజలకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... నివసిస్తున్న ప్రాంతంలోనే పట్టాలు ఇవ్వాలన్నది దశాబ్ధాలుగా మీ అందరి కల. తొలివిడతలో 3వేలమంది పట్టాలిస్తున్నాం. 2వ విడతలో - మిగతా3లో

# డిజి లాకర్‌లో ప్రజల హెల్త్ రికార్డులు

రాష్ట్ర జనాభాలో 88 శాతం మందికి హెల్త్ అకౌంట్లు

కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా 'డిజిటల్ నెర్వ్ సెంటర్'

ఆహారపు అలవాట్లతో వ్యాధులు తగ్గించుకోవచ్చు

క్యాన్సర్ రోగుల్లో మహిళలే అధికం




**అమరావతి**

ఆహారపు అలవాట్లు, జీవన విధానం మార్పు ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని, ఇందుకోసం ప్రతి రోజూ వ్యాయామం, యోగా, ధ్యానం చేయడంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రోజూ అరగంట వాకింగ్ చేయడం, అలాగే దైవ చింతనతో ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. మన దేశ వారసత్వ సంపద అయిన యోగాను ఇప్పుడు ప్రపంచమంతా అనుసరిస్తోందని తెలిపారు. పొగాకు, డ్రగ్స్, ఆల్కాహాల్‌ను దూరం పెడితే క్యాన్సర్, లివర్, కిడ్నీ సమస్యలు తగ్గుతాయన్నారు. జంక్ ఫుడ్, పాలిష్డ్ బియ్యం తినడం తగ్గించి మిల్లెట్స్, ముడిబియ్యం తీసుకోవడంతో పాటు - మిగతా3లో

## గ్యాస్ సిలిండర్ ధరల పెంపు


- వాణిజ్య సిలిండర్ ధర రూ.41, గృహావసరాలకు వినియోగించే సిలిండర్‌పై రూ.50 పెంపు
- కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రి హర్దీప్‌సింగ్ పురీ వెల్లడి
- ఈ పెంపు ఉజ్వల పథకం లబ్ధిదారులకు కూడా వర్తిస్తుందని స్పష్టం
- ఈ పెంపు భారం వినియోగదారులపై పడబోదని.. చమురు కంపెనీలే దాన్నీ భరిస్తాయని స్పష్టం



## పథకాలు దూరదర్శన్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కృషి

బాధ్యతల స్వీకరణ అనంతరం

వార్తా విభాగం అధిపతి షఫి మహమ్మద్



**విజయవాడ**

విజయవాడ దూరదర్శన్ కేంద్రం ప్రాంతీయ వార్తా విభాగం అధిపతిగా షఫి మహమ్మద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. షఫి మహమ్మద్ 2009 బ్యాచ్ కు చెందిన ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి. ఆయన 2024 నవంబర్ నుంచి ప్రాంతీయ వార్తా విభాగంలో సహాయ సంచాలకుడిగా బాధ్యతలు - మిగతా3లో

# వక్ఫ్ బిల్లు.. జేడీయూకు షాక్ తప్పదా

**పాట్నా :** ఎన్డీఏలో వక్ఫ్ బిల్లు సెగలు పుట్టిస్తోంది. పంతం పట్టి బిజెపి పార్లమెంటులో ఈ బిల్లును ఆమోదించుకుంది. కానీ దానికి అనుకూలంగా ఓటు వేసిన పార్టీలు ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నాయి. బీహార్లో ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున జేడీయుకు గుడ్ బై చెబుతున్నారు. గత రెండు రోజులుగా ఈ రాజీనామాల పర్వం కొనసాగుతోంది. దీంతో జేడీయులో బలమైన చర్చ నడుస్తోంది. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న తరుణంలో జెడియుకు ఇది గట్టి దెబ్బ. ఈ విషయంలో బీహార్ సీఎం నితీష్ కుమార్ సైతం పునరాలోచనలో పడినట్లు సమాచారం.ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం టిడిపి , జెడియు. ఈసారి మిత్రుల సహకారం లేకుండానే కేంద్రంలో అధికారంలోకి వస్తామని బిజెపి అగ్ర నేతలు భావించారు. కానీ ఎన్నికల ఫలితాల్లో సీన్ మారింది. మెజారిటీ మార్కుకు 40 ఎంపీ స్థానాల దూరంలో ఎన్డీఏ నిలిచిపోయింది. దీంతో 16 ఎంపీ సీట్లు తెచ్చుకున్న తెలుగుదేశం, 12 ఎంపీ సీట్లు గెలిచిన జేడీయు మద్దతు కీలకంగా మారింది. ఈ రెండు పార్టీలు మద్దతు తెలపడంతో ఎన్డీఏ అధికారంలోకి రాగలిగింది. ఎన్డీఏ కీలక భాగస్వాములుగా ఉన్న ఈ రెండు పార్టీలు.. తాజాగా వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలపాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. అయితే ఇది ఈ రెండు పార్టీలకు రాజకీయంగా నష్టం తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఏపీ కంటే బీహార్లో ముస్లింల జనాభా అధికం. అయితే ఈ బిల్లు విషయంలో మద్దతు తెలపవద్దని నితీష్ కుమార్ తో పాటు చంద్రబాబుపై ముస్లింలు ఒత్తిడి చేశారు. కానీ వారిద్దరూ వినలేదు. అందుకే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఇఫ్తార్ విందుకు ముస్లింలు ముఖం చాటేశారు. బీహార్ లో అయితే బాహటంగానే వ్యతిరేకించగా.. ఏపీలో మాత్రం కొంతవరకు



హాజరయ్యారు. అయితే ఈ బిల్లు ఆమోదం పొందడంతో ఇప్పుడు బీహార్లో జెడియుకు నేతలు గుడ్ బై చెబుతున్నారు. ఆ పార్టీ సీనియర్ నేతలు రాజునయ్యర్, తబరేజ్ సిద్ధికి ఆలిగ్, మహమ్మద్ షానవాజ్ మాలిక్, మహమ్మద్ ఖాసిం అన్సారీలు ఇప్పటికే పార్టీకి గుడ్ బై చెప్పారు. ఈరోజు మరో సీనియర్ నేత నదీమ్ అక్తరు సైతం రాజీనామా ప్రకటించారు. వరుసగా ఐదుగురు సీనియర్లు జెడియుకు గుడ్ బై చెప్పడంతో మైనారిటీల బలం తగ్గినట్లు అయింది.బీహార్లో ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున జేడీయుకు గుడ్ బై చెబుతున్న తరుణంలో అందరి దృష్టి ఏపీపైపడింది. ఈ బిల్లునకు టిడిపి సైతం మద్దతు ప్రకటించింది. దీంతో ఆ పార్టీకి సైతం మైనారిటీలు దూరమయ్యే అవకాశం ఉంది. కానీ బీహార్ తో పోల్చుకుంటే ఏపీలో ముస్లింల సంఖ్య తక్కువ. తెలుగుదేశం పార్టీలో సైతం ముస్లిం నేతలు అంతంత మాత్రం. అందుకే ఆ స్థాయి ప్రభావం ఇక్కడ ఉండదని తెలుస్తోంది. అయితే మొన్నటి ఎన్నికల్లో టిడిపి కూటమికి మద్దతు తెలిపారు ముస్లింలు. అటువంటి వారంతా వచ్చే ఎన్నికల నాటికి దూరమయ్యే అవకాశం ఉందని వైసీపీ అంచనా వేస్తోంది. అయితే ఈ బిల్లును సవరించడంతో ముస్లింలకు అధిక ప్రయోజనమని.. తమ సూచన మేరకు ఈ బిల్లులో చాలావరకు సవరణలు తీసుకొచ్చారని టిడిపి చెబుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ట్రంప్ దూకుడుకు కళ్లెం పడేనా

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వానికి వ్యతిరేకంగా అమెరికావ్యాప్తంగా నిరసనలు భగ్గుమన్నాయి. మొత్తం 50 రాష్ట్రాల్లోని అనేక ప్రధాన నగరాల్లో ప్రజలు భారీ సంఖ్యలో ఉద్యమించారు. 'హ్యాండ్స్ ఆఫ్' పేరుతో ర్యాలీలు నిర్వహించి, ట్రంప్నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతిపక్షానికి ఇది అతిపెద్ద నిరసన ప్రదర్శనగా మారింది.టారిఫ్ పేరుతో ప్రపంచ దేశాలను ట్రంప్ భయపెడుతున్న విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ చర్యల వల్ల అమెరికాకి కూడా భారీ నష్టం వాటిల్లుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారుకునే ప్రమాదం కనిపిస్తోంది. ఇందుకు నిరసనగా పౌరహక్కుల సంఘాలు, కార్మిక సంఘాలు, ఎల్జీబీటీక్యూ మద్దతుదారులు, అనుభవజ్ఞులు, ఎన్నికల సంస్కరణ కార్యకర్తలు సహా 150కి పైగా సంస్థల మద్దతుతో మొత్తం 50 రాష్ట్రాల్లోని 1,200 ప్రాంతాల్లో ఈ హ్యాండ్స్ ఆఫ్ ర్యాలీలు జరిగాయి. అనేక చోట్ల ఇసుకేస్తే రాలనంత జనం కనిపించారు. కాగా నిరసనకారులు శాంతియుత ఆందోళనలు చేపట్టడంతో ఎలాంటి అరెస్టు జరగలేదు.ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు, వలసలు, ఆర్థిక వ్యవస్థ, మానవ హక్కులు వంటి అంశాలపై డొనాల్డ్ ట్రంప్, బిలియనీర్ ఎలాన్ మస్కను విమర్శించడానికి నేషనల్ మాల్ అండ్ మిడ్టౌన్ మానహట్టన్ నుంచి బోస్టన్ కామన్, వివిధ రాష్ట్ర క్యాపిటల్స్ వరకు వేలాది మంది నిరసనకారులు అమెరికా అంతటా గుమిగూడారు. సియాటెల్లో నగరంలోని ప్రఖ్యాత స్పేస్ నీడిల్ సమీపంలో నిరసనకారులు "నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడండి" అనే నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు.ట్రంప్ సలహాదారు, టెస్లా, స్పేస్ఎక్స్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ కొత్తగా ఏర్పాటైన డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డీఓజీ) చీఫ్గా ప్రభుత్వ ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తున్నారు. తన పని పన్ను చెల్లింపుదారులకు కోట్లాది రూపాయలు ఆదా చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కానీ ఆయన చర్యలతో చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇది చర్చకు దారితీసింది.నేషనల్ మాల్ ర్యాలీలో హ్యూమన్ రైట్స్ క్యాంపెయిన్ అధ్యక్షుడు కెల్లీ రాబిన్సన్ ఎల్జీబీటీక్యూ కమ్యూనిటీ పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును విమర్శించారు. కాంగ్రెస్కు చెందిన పలువురు డెమొక్రటిక్ సభ్యులు కూడా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు."మనం చూస్తున్న దాడులు కేవలం రాజకీయమైనవి కావు - అవి వ్యక్తిగతమైనవి. వారు మా పుస్తకాలను నిషేధించడానికి, హెచ్ఐవి నివారణ నిధులను తగ్గించడానికి, మా వైద్యులు, మా ఉపాధ్యాయులు, మా



కుటుంబాలు, మా జీవితాలను నేరపూరితం చేయడానికి ప్రయత్నిస్తున్నారు," అని కెల్లీ రాబిన్సన్ అన్నారు.లో నిరసనకారులు "ప్రజాస్వామ్యాన్ని నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)", "సామాజిక భద్రత నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)," వంటి బోర్డులను ప్రదర్శించారు. కొలంబస్లోని స్టేట్ హౌస్లో గుమిగూడిన వందలాది మందిలో ఒహాయోలోని డెలావేర్ కౌంటీకి చెందిన 66 ఏళ్ల రిటైర్డ్ రోజర్ బ్రూమ్ కూడా ఉన్నాడు. తాను ఒకప్పుడు రీగన్ రిపబ్లికన్గా గుర్తింపు తెచ్చుకున్నానని, కానీ ఆ తర్వాత ట్రంప్ పట్ల విరక్తి చెందానని చెప్పారు."ఆయన ఈ దేశాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నారు. ఇది కేవలం ఫిర్యాదుల పరిపాలన మాత్రమే," అని బ్రూమ్ అన్నారు.న్యూయార్క్ పెయింటర్ షైనా కెస్నర్ (43) మాన్హాటన్ నడిబొడ్డున కవాతు చేస్తున్న ఒక గుంపులో చేరి నిరసన తెలిపారు. "నేను చాలా కోపంగా ఉన్నాను. తెల్లజాతి రేపిస్టుల గుంపు మన దేశాన్ని శాసిస్తోంది. అది సరైనది కాదు," అని అన్నారు.ఫ్లోరిడాలోని జూపిటర్లో జరుగుతున్న సీనియర్ క్లబ్ చాంపియన్షిప్లో డొనాల్డ్ ట్రంప్ పాల్గొనగా పామ్ బీచ్ గార్డెన్స్లో వందలాది మంది నిరసనకారులు గుమిగూడి నిరసనలు తెలిపారు.అధ్యక్షుడు ట్రంప్ వైఖరి స్పష్టంగా ఉంది: అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత, మెడికేర్ను ఆయన ఎల్లప్పుడూ పరిరక్షిస్తారు. ఇంతలో, డెమొక్రాట్ల వైఖరి అక్రమ విదేశీయులకు సామాజిక భద్రత, మెడికేర్ ప్రయోజనాలను ఇస్తోంది. ఇది ఈ కార్యక్రమాలను దివాళా తీస్తుంది. అమెరికన్ సీనియర్లను అణచివేస్తుంది," అని వైట్ హౌస్ చెప్పుకొచ్చింది. మరో వైపు ట్రంప్ టారిఫ్ల మోతకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. మరోవైపు అమెరికాలోనూ ఆర్థిక మాంద్యం ఏర్పడే అవకాశం ఉందని ఆదేశ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధరలు విపరీతంగా పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. టారిఫ్ ప్రభావంతో ఇరాన్ కరెన్సీ, ఇరానియన్ రియాల్ , మళ్లీ భారీ పతనాన్ని చవిచూసింది. ఒక అమెరికన్ డాలర్తో పోలిస్తే రియాల్ విలువ 10,43,000కి చేరుకుని చరిత్రలో అత్యంత కనిష్ఠ స్థాయిని తాకింది. ఈ సంక్షోభం నేపథ్యంలో రానున్న రోజుల్లో దీని విలువ ఎంతమేరకు తగ్గుతుందన్నది అనిశ్చితంగా మారింది. టెహ్రాన్లోని ఫెర్దౌసీ వీధి, దేశంలో కరెన్సీ మారక కేంద్రంగా ఉన్నప్పటికీ, అనేక మంది వ్యాపారులు నగదు బదిలీ వ్యాపారాన్ని నిలిపివేశారు.రియాల్ పతనం వల్ల ఇరాన్లో ద్రవ్యోల్బణం 40% దాటింది. ఆహార ధరలు కొన్ని సందర్భాల్లో 100% వరకు పెరిగాయి. సామాన్య ప్రజలు తమ ఆదాయాన్ని డాలర్లు, బంగారం వంటి సురక్షిత ఆస్తుల్లోకి మార్చడం వల్ల రియాల్పై ఒత్తిడి మరింత పెరుగుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అంతర్జాతీయ ఆంక్షలు ఎత్తివేయకపోతే, ఈ సంక్షోభం తీవ్రతరమై ఆర్థిక స్థిరత్వం మరింత దెబ్బతింటుంది. ప్రస్తుతం ఇరాన్ ప్రభుత్వం ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కొత్త వ్యూహాలను రూపొందించాల్సిన అవసరం ఉంది, లేకపోతే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉంది.

# ఆక్వారంగం.... సాయం కోసం ఎదురు చూపులు

**ఏలూరు :** అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగానికి అండగా ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. రైతుల పరిస్థితిని వివరిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు చంద్రబాబు లేఖ రాశారు. ట్రంప్ విధిస్తున్న అడ్డగోలు సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా ప్రయత్నాలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు.రాష్ట్ర జీడీపీలో ఆక్వా రంగం కీలకమైన భూమిక పోషిస్తోందని, సంక్షోభ సమయంలో ఆక్వా రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. భారత దేశం నుంచి వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై అమెరికా 27శాతం దిగుమతి సుంకం విధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. వీటిలో రొయ్యలే 92శాతం వాటాను కలిగున్నాయి. అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత దేశంపై 27శాతం దిగుమతి సుంకం కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు.ఇక ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై కేవలం 10శాతం సుంకమే విధించింది అమెరికా. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ వారికి అనుకూలంగా మారుతుందన్నారు. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77 శాతం కౌంటర్ రెయిలింగ్ డ్యూటీ భారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలను కలుపుకుంటే ఈక్వెడార్, భారత్ దేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20శాతం ఉంటుంది.అమెరికా విధించిన కొత్త సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి వచ్చింది. దీని కారణంగా అమెరికా వెళ్లే అన్ని ఎగుమతులపైన ఈ భారం పడుతుందని అభిప్రాయపడ్డారు చంద్రబాబు. గతంలో వచ్చిన ఆర్డర్స్ కు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేయబడి కోల్డ్ స్టోరేజ్ పోట్లలో ఉన్నాయి. కొత్త నిబంధనల వల్ల ఈ ఉత్పత్తులపై సుంకాల భారం పడుతుంది.యూరోపియన్ యూనియన్ లో భారతీయ ఎగుమతిదారులు 50శాతం తనిఖీ రేట్లు, 4 నుంచి 7 శాతం దిగుమతి సుంకంతో సహా నాన్ టారిఫ్ అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. కానీ వియత్నం వంటి దేశాలు యూరోపియన్ యూనియన్ తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కింద జీరో డ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్ ను ఆక్రమిస్తున్నాయని తెలిపారు చంద్రబాబు.ఇక వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాల మార్కెట్లు భారత్ నుంచి సీ ఫుడ్స్ కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. అయితే, ఇప్పుడు అంతిమ ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్స్ ల కారణంగా ఆ దేశాలు కూడా మనకిచ్చిన ఆర్డర్స్ ను రద్దు చేసుకున్నాయి. ఏపీలో కోల్డ్ స్టోరేజ్ లు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంటను ఎక్కడ ఉంచాలో కూడా తెలియడం లేదని గందరగోళమైన పరిస్థితిలో రైతాంగం ఉందని తెలిపారు. మరోవైపు 27శాతం సుంకాల కారణంగా రైతుల నుంచి పంట సేకరించడాన్ని ఎగుమతిదారులు నిలిపేశారు. ఈ పరిణామాలు రాష్ట్ర ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయన్నారు చంద్రబాబు

## భారత్‌లో ఎయిర్ ట్యాక్సీ...




**హైదరాబాద్ :** భారతదేశంలో ఎయిర్ మొబిలిటీ రంగంలో ఒక పెద్ద మార్పు రాబోతోంది. సర్లా ఏవియేషన్ అనే ఏరోస్పేస్ స్టార్టప్ కంపెనీ దేశంలోనే మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఫ్లయింగ్ టాక్సీ "శూన్య"ను 2028 నాటికి విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మొదట ఈ సేవ బెంగళూరులో ప్రారంభించబడుతుంది. ఆ తర్వాత ఢిల్లీ, ముంబై, నోయిడా, పూణే వంటి మహానగరాలకు విస్తరించబడుతుంది.ఈ సేవను భారతదేశం అంతటా 5 సంవత్సరాలలో విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ సీఈఓ అడ్రియన్ ష్మిట్ తెలిపారు. ప్రత్యేక విషయం ఏమిటంటే, దీని ఒక ట్రిప్ ధర ఓలా, ఊబర్ ప్రీమియం క్యాబ్ సర్వీస్‌తో సమానంగా ఉంటుంది. తద్వారా ఇది సాధారణ ప్రజలకు కూడా అందుబాటులో ఉంటుంది.శూన్య ఎయిర్ టాక్సీ పూర్తిగా ఎలక్ట్రిక్ ప్లాట్‌ఫారమ్‌పై అభివృద్ధి చేయబడింది. ఇది గంటకు 250 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ఎగరగలదు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 160 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. అయితే, ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి దీనిని 25 నుండి 30 కిలోమీటర్ల దూరంలోని నగర ప్రయాణాల కోసం ఉపయోగించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.ఈ టాక్సీలో ఒకేసారి ఆరుగురు ప్రయాణికులు, ఒక డ్రైవర్ ప్రయాణించవచ్చు. దీని మొత్తం లోడింగ్ సామర్థ్యం దాదాపు 680 కిలోగ్రాములు. కంపెనీ ప్రస్తుతం దీని నమూనాను ప్రదర్శించింది, అయితే ఉత్పత్తి వెర్షన్‌లో అనేక సాంకేతిక నవీకరణలు చూడవచ్చు.శూన్య ఎయిర్ టాక్సీని కేవలం ప్రయాణీకుల రవాణా కోసం మాత్రమే కాకుండా, అత్యవసర వైద్య సేవల కోసం కూడా అభివృద్ధి చేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లోని తీవ్రమైన రోగులను ట్రాఫిక్ నుండి తప్పించి సమయానికి ఆసుపత్రికి చేర్చడానికి ఉచిత ఎయిర్ అంబులెన్స్ సేవను కూడా ప్రారంభిస్తామని కంపెనీ ప్రకటించింది. ఈ ఆవిష్కరణ భారతదేశం ఏరోస్పేస్ టెక్నాలజీ, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ దిశగా ఒక విప్లవాత్మక అడుగుగా పరిగణించబడుతోంది.

## మ్యాట్రిమోనీ యప్ తో మోసం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌కు చెందిన ఒక యువతి ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తి చేతిలో లైంగిక వేధింపులకు, ఆర్థిక దోపిడీకి గురైంది. ఆమె ఫిర్యాదు ఆధారంగా, చిల్కల్‌గూడ పోలీసులు కేసు నమోదు చేసి.. నిందితుడు, నాగోల్ నివాసి అయిన 34 ఏళ్ల కొర్రా రాజా అలియాస్ కొర్రా రాజ్ చౌహాన్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. మాయమాటలతో నమ్మించి బాధితురాలిని లైంగికంగా లోబరుచుకున్నట్లు నిందితుడు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. బాధితురాలు ఏప్రిల్ 1న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చిందిచిల్కలగూడ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ బి. అనుదీప్ మాట్లాడుతూ.. నిందితుడు మ్యాట్రిమోనియల్ యాప్ ద్వారా యువతిని సంప్రదించాడని, ఆమె నమ్మకాన్ని సంపాదించడానికి మూడు నెలలపాటు మాయ మాటలు చెప్పినట్లు గుర్తించారు. ఆమెతో ఎమోషనల్ బాండింగ్ ఏర్పరచుకున్న తర్వాత, పలుమార్లు ఆమెపై లైంగిక దాడి చేశాడు. తరువాత ఆమె సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని ఉపయోగించి ఆమెను బ్లాక్ మెయిల్ చేశాడు. రూ. 1.5 లక్షలు బలవంతంగా వసూలు చేసినట్లు తెలుస్తోంది. కొర్రా రాజాకు ఆల్రెడీ మ్యారేజ్ అయినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.అతను మహిళలను ట్రాప్ చేసేందుకు మ్యాట్రిమోనియల్ సైట్లలో అనేక నకిలీ ప్రొఫైల్‌లను సృష్టించాడని పోలీసులు చెబుతున్నారు. బాధితులను ఆర్థికంగా, మానసికంగా దోపిడీ చేసేవాడని వెల్లడించారు. విచారణలో, నిందితుడు వివాహ యాప్‌ల ద్వారా చాలామంది మహిళలను వేధించినట్లు అంగీకరించాడు. పోలీసులు మ్యాట్రిమోనియల్ యాప్ నుంచి చాట్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీ రుజువులు, ఇతర డిజిటల్

## గ్యాస్ సిలిండర్ ధరల పెంపు

**న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం మధ్య తరగతి వినియోగదారులపై గ్యాస్ భారాన్ని పెంచేసింది. మరోసారి గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. గత వారంలో వాణిజ్య సిలిండర్ ధరను రూ.41కి పెంచిన కేంద్రం ఇప్పుడు గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్పిజి సిలిండర్‌పై రూ.50 పెంచింది. ఈ విషయాన్ని కేంద్ర పెట్రోలియం, సహాయ వాయువుల మంత్రి హర్దీప్‌సింగ్ పురీ వెల్లడించారు.అయితే ఈ పెంపు ఉజ్వల పథకం లబ్ధిదారులకు కూడా వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అయితే దీంతో పాటు సోమవారం పెట్రోల్, డీజిల్‌పై రూ.2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ పెంపు భారం వినియోగదారులపై పడబోదని.. చమురు కంపెనీలే దాన్నీ భరిస్తాయని స్పష్టం చేసింది. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు ఏప్రిల్ 8వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయి.

## 15 తర్వాత అమరావతికి మోడీ...

**అమరావతి :** గత టీడీపీ ప్రభుత్వంలో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ప్రధాని మోదీ.. పిడికెడు మట్టి, చెంబుడు నదీ జలాలను తీసుకొచ్చారు. నిధులిస్తారనుకుంటే, నీళ్లు, మట్టి మాత్రమే ఇచ్చారంటూ అప్పట్లో ఓ రేంజ్ లో సెటైర్లు పేలాయి. ఆ తర్వాత టీడీపీ, బీజేపీకి మధ్య వైరం మొదలు కావడంతో ఆ ప్రహసనాన్ని టీడీపీ నేతలే తీవ్రంగా తప్పుబట్టారు. మళ్లీ ఇప్పుడు అదే సీన్ రిపీట్ కాబోతోంది. ఈనెల 3వ వారంలో అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ రాబోతున్నారు. కనీసం ఈసారయినా ఆయన నిధులు తెస్తారా.. అమరావతికి, ఏపీకి ఏదైనా శుభవార్త చెబుతారా అనేది వేచి చూడాలి.ఈనెల మూడో వారం లేదా, నాలుగో వారంలో ప్రధాని మోదీ అమరావతికి వస్తారని తెలుస్తోంది. అధికారికంగా ఈ పర్యటన ఇంకా ఖరారు కాలేదు. అయితే ప్రధాని మోదీ రాక కోసం ప్రభుత్వం ఆల్రెడీ ఏర్పాట్లు చేస్తోంది. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవాన్ని ఆయన చేతుల మీదుగా మొదలు పెట్టడానికి ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ కార్యక్రమానికి లక్షమంది హాజరయ్యేలా, భారీ ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నారు. వెలగపూడి సమీపంలో రాష్ట్ర సచివాలయం వెనక ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. 250 ఎకరాల్లో సభ ఏర్పాట్లు చేస్తున్నారు. సభాప్రాంగణానికి చేరుకోడానికి 8 మార్గాలను గుర్తించారు, ఆయా మార్గాలకు ఇన్ చార్జ్ లను నియమించి అన్నీ పక్కాగా జరిగేలా చూస్తున్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మూడు రాజధానుల కాన్సెప్ట్ పూర్తిగా పక్కనపడిపోయినట్టయింది. ఏపీకి ఏకైక రాజధాని అమరావతి అని తేలిపోయింది. వైసీపీ కూడా మూడు రాజధానుల నిర్ణయాన్ని అటకెక్కించేసిందని అర్థమవుతోంది. ఆ మధ్య శాసన మండలిలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కూడా మూడు రాజధానుల విషయంలో తాము ఆలోచించుకోవాల్సి ఉందన్నారు. అమరావతిని కాదంటే ఫలితం ఎలా ఉంటుందో జగన్ కి తెలిసొచ్చిందని టీడీపీ నేతలు అంటున్నారు. ఒకరకంగా జగన్ కూడా తన మూడు రాజధానుల నిర్ణయాన్ని పక్కనపెట్టేసినట్టేనని తేలిపోయింది. ఈ దశలో అమరావతి నిర్మాణాన్ని తిరిగి భుజానికెత్తుకున్నారు సీఎం చంద్రబాబు. ప్రపంచంలోనే గొప్ప రాజధానిగా అమరావతికి గుర్తింపు తెస్తామంటున్నారు.2014లో తొలిసారి ప్రధాన మంత్రి అయిన తర్వాత ఏపీ రాజధాని అమరావతికి మోదీ శంకుస్థాపన చేశారు. ఉద్దండరాయునిపాలెంలో రాజధాని నగర నిర్మాణానికి 2015 అక్టోబరు 22న విజయదశమి నాడు ఈ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కొంతమేర పనులు జరిగినా అనుకున్న టైమ్ కి అవి పూర్తి కాలేదు. 2019లో ప్రభుత్వం మారడంతో అమరావతి నిర్మాణ పనులు ఆగిపోయాయి. జగన్ మూడు రాజధానుల వ్యూహం తెరపైకి తెచ్చారు. దీంతో అమరావతిని పక్కనపెట్టారు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి పనుల్లో పురోగతి కనపడుతోంది. అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి తిరిగి ప్రధాని మోదీనే ఆహ్వానించారు సీఎం చంద్రబాబు. మోదీతో కొత్త నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయిస్తారు.

# అడవి తల్లి ఒడిన జన సైనికుడు

-మొదటిపేజీ తరువాయి

జనాభాతో ఉంటాయి. వాటిని అనుసంధించాలనే గొప్ప సంకల్పంతో గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమం తీసుకువచ్చింది. 500 జనాభా లోపు ఉన్న గ్రామాలకు కూడా అనుసంధాన రహదారులు వేయాలన్న గొప్ప సంకల్పానికి ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమం ఉపయోగపడు తుంది. ప్రభుత్వంలో నిధులు లేని సమయంలో కూడా గత ప్రభుత్వం ఉన్న నిధులను అడ్డగోలుగా వాడేశారు. లెక్కా పత్రం లేకుండా నిధులను పక్కదోవ పట్టించారు.

అడిగిన వెంటనే సీఎం నిధులు మంజూరు..

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దగ్గరకు వెళ్లి నేను అడిగిన పని పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గిరిజనుల గ్రామాల అభివృద్ధికి రోడ్లు వేయాలని కోరాను. అడిగిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి రూ. 49 కోట్లు ఇవ్వడం చాలా సంతోషం కలిగించింది. అడవితల్లిబాటకు ముఖ్యమంత్రి చంద్రబాబు బలం ఇచ్చారు.

నేను ఓట్ల కోసమో.. రాజకీయం చేయడం కోసమో ఇక్కడికి రాలేదు. ఓట్ల కోసం రాజకీయం కోసం అయితే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ పేర్లు చెప్పేవాడిని కాదు. పార్టీలు, ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. పార్టీల మధ్య వైరుధ్య భావాలు ఉండడం సహజం. అలా సిద్ధాంత బేధాలు ఉన్నంత మాత్రాన శత్రువులు అయిపోరు. ప్రజల అభివృద్ధి కోసం కూర్చుని మాట్లాడుకుంటే చాలా పనులు అవుతాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్రంలోని 13,326 పంచాయతీలకు జాతీయ పండుగల నిర్వహణకు సంబంధించిన నిధులను పెంచాం. గత ప్రభుత్వంలో ఎన్నికయిన గ్రామాల సర్పంచులు అని చూడకుండా ఆ



నిధులను మంచి కోసం వారికి అందించాం. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనం. రాష్ట్రంలో 2,605 గిరిజన ఆవాసాలు ఉంటే వాటిలో 1,177 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ లేదు. ప్రస్తుతం అడవితల్లిబాట కార్యక్రమంలో 1,069 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ చేస్తున్నాం. మిగిలిన గ్రామాలకు కూడా సమీపకాలంలో పూర్తి చేస్తాం.

అరకు కాఫీ దేశానికి ప్రసిద్ధి. ప్రస్తుతం అరకులో కాఫీ తోటలు 2.25 లక్షల ఎకరాల్లో ఉన్నాయి. మరో లక్ష ఎకరాల్లో కాఫీ తోటలు పెంచేందుకు, ఎత్తయిన ప్రాంతాల్లో ఉద్యానవనాలు పెంచేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి సాయం చేయాలని కలెక్టర్ కోరారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి వెంటనే పనులను చేసేందుకు అనుమతులు ఇచ్చేలా ప్రయత్నిస్తాం. ఏ మాత్రం అవకాశం ఉన్నా అరకు ప్రాంతంలో కాఫీ తోటల పెంపుదలకు ప్రోత్సాహం ఇస్తాం. కాఫీ ఉత్పత్తుల సాగు పెరిగితే స్థానిక యువతకు ఉపాధి మెండుగా లభిస్తుంది. దీనివల్ల అరకు ప్రాంతంలో ప్రజల జీవన శైలి మెరుగవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.

# డిజి లాకర్‌లో ప్రజల హెల్త్ రికార్డులు

-మొదటిపేజీ తరువాయి

ఆహారంలో పీచు పదార్థం, కూరగాయలు ఎక్కువగా తినాలని సూచించారు. జిల్లాల వారీగా హెల్త్ రిపోర్టులను సోమవారం సచివాలయంలో ప్రజంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి మీడియాకు వివరించారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని రూపొందించాలన్నది తమ ఆలోచన అన్న సీఎం... హెల్తీ, వెల్దీ, హ్యాపీ ఏపీ సాధనకు ప్రయత్నిస్తున్నామన్నారు. నలుగురు ఉన్న కుటుంబంలో నెలకు 600 గ్రాముల ఉప్పు వాడితే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. వంటనూనె నెలకు 2 లీటర్లు, చక్కెర 3 కేజీల కన్నా ఎక్కువ వినియోగించకుండా చూసుకోవాలి. కేరళ ప్రభుత్వం షుగర్ ఫ్రీ స్కూల్ మీల్స్ ప్రకటించింది. తమిళనాడులో రేషన్ షాపుల్లో గ్లూకోజ్ టెస్టులకు స్ట్రిప్స్ ఉచితంగా ఇస్తున్నారు. ఏపీలో క్లీన్ కుక్ స్టవ్ పంపిణీ కింద అంగన్వాడీలకు గ్యాస్ స్టవ్ ఇచ్చాం. రాష్ట్ర జనాభాలో దాదాపు 88 శాతం మంది ప్రజలకు హెల్త్ అకౌంట్లు రూపొందించాం. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా 'డిజిటల్ నెర్వ్ సెంటర్' ఏర్పాటు చేస్తున్నాం. ఫేజ్ 2 లో చిత్తూరు జిల్లా, ఫేజ్ 3లో రాష్ట్రం మొత్తం ఈ విధానాన్ని అమలు చేస్తాం. 26 నెలల్లో ఈ వర్చువల్ ఆసుపత్రులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. హెల్త్ రికార్డులు రూపొందించి డిజిటల్ లాకర్‌లో పెడతాం. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని చిన్నతనం నుంచే ట్రాకింగ్ చేస్తాం. ఆరోగ్య సేవలను ప్రజలకు దగ్గర చేయడానికి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నియోజకవర్గాల్లో నిర్మిస్తాం. పీపీపీ విధానంలో నిర్మించి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అందిస్తాం. ఆసుపత్రుల నిర్మాణానికి స్థలంతో పాటు, కొంత రాయితీ ఇస్తాం. మధ్యప్రదేశ్, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలో దీనిపై అధ్యయనం




చేసి ఉత్తమ విధానాన్ని తీసుకొస్తాం. దీంతో ప్రతి నియోజకవర్గంలో హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ ఏర్పాటవు తుంది. రాజధాని అమరావతిలో పీపీపీ విధానంలో మెగా గ్లోబల్ మెడిసిటీని ఏర్పాటు చేస్తాం. కేంద్రం దేశంలో 25 మెడిసిటీలను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది. అమరావతిలో మెడిసిటీ నిర్మాణంపై కేంద్రంతో సంప్రదిస్తున్నాం. 'హైపర్ టెన్షన్, హార్ట్ స్ట్రోక్‌లు, గుండె వ్యాధుల విషయంలో... తూర్పుగోదావరి, విశాఖపట్నం, గుంటూరు జిల్లాల్లో అత్యంత ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. జీవన విధానం వల్ల వ్యాప్తి చెందే వ్యాధులు ఎక్కువగా కృష్ణా, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో నమోదవుతున్నాయి. వాయ కాలుష్యం, స్మోకింగ్ వంటి కారణాల వల్ల ఆస్తమా, నియోనియో, సీఓపీడీ కేసులు ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో అధికంగా ఉన్నాయి. టీబీ, డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులు శ్రీకాకుళం, విజయనగరం, కడప జిల్లాల్లో ఎక్కువగా నమోదవుతున్నట్టు గుర్తించారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, తాగునీటిలో టాక్సిన్స్‌తో అనారోగ్యం బారిన పడ్డ వాళ్లు ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలో ఎక్కువగా ఉన్నారు. పొగాకు ఇతర అలవాట్ల కారణంగా సర్వైకల్, బ్రెస్ట్, ఓరల్ క్యాన్సర్ రోగులు గుంటూరు, కృష్ణా, విశాఖపట్నం జిల్లాల్లో ఎక్కువ ఉన్నారు. అనీమియా, ప్రీ టర్మ్ బర్త్, మాల్‌న్యూట్రిషియన్ సమస్యలతో బాధపడేవారు విజయనగరం, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాల్లో ఎక్కువ. ఆల్కహాల్ తీసుకోవడం వల్ల వచ్చే వ్యాధులు, డిప్రెషన్, యాంగ్జయిటీ కేసులు విశాఖపట్నం, విజయవాడ, కడప జిల్లాల్లో ఎక్కువ. వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే చికున్ గున్యా, డెంగ్యూ, మలేరియా కేసులు అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల్లో ఎక్కువ. అలాగే రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా కృష్ణా, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో చోటు చేసుకుంటున్నాయి. ఈ సమాచారం గత 5 ఏళ్లు ఆసుపత్రులకు వచ్చిన సమాచారాన్నంతా తీసుకుని రూపొందించాం. దీనిపై మాకు రికార్డులు ఉన్నాయి. వెనకబడిన జిల్లాల్లో ఆహారపు అలవాట్లలో తేడాల వల్ల డయాబెటిస్ తక్కువగా ఉందని సీఎం చంద్రబాబు వివరించారు.

# ప్రవీణ్ కేసు.. కొత్త మలుపులు..

**రాజమండ్రి, విజయవాడ :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం విషయంలో క్రమక్రమంగా మీడియా, సోషల్ మీడియా హడావిడి కాస్త తగ్గింది. ఆందోళనకారులు కూడా కాస్త చల్లబడ్డారు. అయితే అప్పటికే జరగాల్సిందంతా జరిగిపోయిం ది. సోషల్ మీడియాలో ఎవరికివారు విశ్లేషకులైపోయారు. అది ప్రమాదం కాదు, హత్యేనంటూ తీర్మానించేశారు. ఆ హత్య ఎలా జరిగిందో కూడా వివరిస్తున్నట్టుగా మాట్లాడారు. ప్రవీణ్ పగడాల సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చేంత వరకు మీడియా, సోషల్ మీడియాలో అది ప్రమాదం కాదు, హత్యేనంటూ హోరెత్తిపోయింది. కానీ సీసీ టీవీ ఫుటేజీలు బయటపడిన తర్వాత ఈ కేసులో చిక్కుముడులు ఒక్కొక్కటే వీడుతున్నాయి. పోలీస్ విచారణపై తమకు నమ్మకం ఉందని ఎక్కువగా స్పందించవద్దని కుటుంబ సభ్యులే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వరుస కేసులు నమోదవడం విశేషం.ప్రవీణ్ పగడాల మరణం తర్వాత సోషల్ మీడియాలో హేట్ స్పీచ్ వైరల్ గా మారింది. కొంతమంది తీవ్రంగా స్పందించారు. మతాలను మధ్యలోకి తీసుకొచ్చారు. గతంలో వార్నింగ్ లు ఇచ్చినవారే ఇప్పుడు చంపేసి ఉంటారని అనుమానించారు. సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చిన తర్వాత కూడా ఇది ముమ్మాటికీ హత్యనంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ చేసిన వ్యాఖ్యల్ని పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. అది హత్యే అయితే అందుకు మీ దగ్గరున్న ఆధారాలు చూపండి అంటూ నోటీసులిచ్చారు. హర్షకుమార్ కూడా తగ్గేది లేదన్నారు. అసలు అది హత్య కాదంటూ మీ దగ్గర ఉన్న ఆధారేంటో చూపెట్టాలన్నారు. తాను రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా వివరాలు రాబడతానని చెబుతున్నారు.హర్షకుమార్ సంగతి పక్కనపెడితే.. క్రిస్టియన్ సామాజిక వర్గం నుంచి కూడా కొంతమంది పాస్టర్లు, ఇతర సంఘాల నేతలు ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన మృతి విషయంలో ఏపీ పోలీసులు నిజాలు దాచిపెడుతున్నారని కూడా ఆరోపించారు. సోషల్ మీడియాలో వీడియోలను పోస్ట్ చేశారు. ఈ ఆరోపణలన్నిటినీ పోలీసులు నిశితంగా గమనించారు. అసత్య ప్రచారం చేయొద్దని, మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దని గతంలోనే పోలీసులు విజ్ఞప్తి చేశారు. అయినా కూడా కొంతమంది మరింత దూకుడుగా వ్యవహరించారు. అప్పటికప్పుడు పోలీసులు సంయమనం పాటించారు. ప్రవీణ్ పగడాల మృతిపై ఆందోళనలు కాస్త సద్దుమణిగిన తర్వాత ఆరోపణలు చేసిన వారిపై దృష్టి పెట్టారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన వారిపై కూడా వారు ఫోకస్ పెంచారు. వారందరికీ ఇప్పుడు నోటీసులిస్తున్నారు. ఆయన మృతి విషయంలో ఏమైనా కొత్త విషయాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలంటున్నారు. అదే సమయంలో మరింత దూకుడుగా వ్యవహరించి, తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు కేసులు పెట్టారుప్రవీణ్ మరణంపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తూ, ప్రజల్ని రెచ్చగొడుతున్నారనే ఆరోపణలపై తాజాగా ఇద్దరిపై కేసులు పెట్టారు పోలీసులు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాకు చెందిన పాస్టర్ అజయ్ పై తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. వైసీపీ క్రైస్తవ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు జాన్ బెన్నిలింగంపై కూడా కేసు నమోదైంది.

## మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకుంటా,

-మొదటిపేజీ తరువాయి

ఎండోమెంట్, రైల్వే భూముల్లో నివసించేవారికి పట్టాలిస్తాం. అటవీ, ఇరిగేషన్ భూములు టైం పడుతుంది, 3వవిడతలో అందజేస్తాం. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఇంటిపట్టాలు అందజేస్తున్నా. ఇచ్చిన మాట ప్రకారం 3వేలమందికి బట్టలుపెట్టి మరీ పట్టాలను అయిదురోజులపాటు నిలబడి ఇస్తున్నా. మంగళగిరిలో పోటీచేయడం. 2019 ఎన్నికల్లో 21రోజుల ముందు టిడిపి అభ్యర్థిగా మీ ముందునిలబడ్డా... ఒకరినొకరు అర్థం చేసుకునేలోపే ఎన్నికలైపోయాయి, 5,300 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యా. మొదటిరోజు బాధ కలిగింది. రెండోరోజు నుంచి నాలో కసి పెరిగింది. మంగళగిరి ప్రజలకు సేవచేయాలి, మంగళగిరి ప్రజల మనసు గెల్చుకోవాలన్న లక్ష్యంతో ఆనాటి నుంచి పనిచేశా. మీ ఆరోగ్యం కోసం ఎన్టీఆర్ సంజీవని పథకాన్ని ప్రవేశపెట్టాం, ఈరోజుకు కూడా ఉచితంగా మందులు ఇస్తున్నాం. మహిళలు సొంతకాళ్లపై నిలబడేందుకు కుట్టుశిక్షణ ఇచ్చి, మిషన్లు అందజేసి పని కల్పిస్తున్నాం. పిల్లలు ఆడుకునేందుకు సొంత నిధులతో క్రీడాప్రాంగణం ఏర్పాటుచేయడంతోపాటు మంగళగిరి ప్రీమియం లీగ్ కూడా ప్రవేశపెట్టాం. రచ్చబండ లో మీ అందరికీ చెప్పా, నేను ఓడిపోయిన సంఖ్యలో పదిరెట్ల మెజారిటీ 53 వేలతో గెలిపించండి, మీ కోసం పోరాడతాను, మీరిచ్చే మెజారిటీ కొండంత బలం ఇస్తుందని చెప్పా. ఈనెల 13వతేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నాం. నేను ఓడిపోయి నపుడు అందరూ ఎగతాళి చేశారు. ఇటీవల ఎన్నికల్లో మీరు కొట్టిన దెబ్బకు అక్కడనుంచి సౌండ్ లేదు. ఎన్నికలపుడు అందరూ సర్వేలు చేస్తారు. టిడిపిలో సర్వేలో కూడా కుప్పంకంటే మంగళగిరి వెనకబడి ఉంది. ఎన్నికలయ్యాక బాబును కలిశా, మీకన్నా ఒక్క ఓటు అయినాఎక్కువ వస్తుందని చెప్పా. చెప్పినట్లే అత్యధికంగా 91వేల మెజారిటీతో గెలిచా. స్వచ్ఛ మంగళగిరి పేరుతో కార్యక్రమం చేపట్టాం. ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు ప్రతిగడపకు వచ్చి చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. ఎంటిఎంసి పరిధిలో వెయ్యిటన్నుల చెత్త బయటకువచ్చింది. చెత్త రోడ్లపై వేయొద్దని ప్రజలను కోరుతున్నా. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## రాములోరికి 11న సీఎం చంద్రబాబు ముత్యాల తలంబ్రాలు సమర్పణ

**ఒంటిమిట్టలో కళ్యాణోత్సవం ఏర్పాట్లపై మంత్రుల బృందం సందర్శన**

**ఒంటిమిట్ట :** కడప జిల్లా ఒంటిమిట్ట లో ఉన్న రాములోరికి సీఎం చంద్రబాబు 11వ తేదీ ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ఈ సందర్భంగా ఒంటిమిట్టలో కళ్యాణోత్సవం ఏర్పాట్లపై మంత్రుల బృందం సోమవారం ఏర్పాట్లను పరిశీలించింది. ఒంటిమిట్ట శ్రీరాముల కళ్యాణ మహోత్సవం కోసం ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రులు వెల్లడించారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రజా ప్రతినిధులు ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు ఏర్పాట్ల పర్యవేక్షణకు అధికారుల సన్నద్ధతగా ఉండాలని ఆదేశించారు.

## పథకాలు దూరదర్శన్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కృషి

-మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తున్నారు. గతంలో ఒడిషా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్ పోర్టుబ్లయిర్లో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పలు విభాగాల్లో పనిచేశారు. క్షేత్ర ప్రచార విభాగం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ఆకాశవాణిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తించారు. కేంద్ర ప్రభుత్వంచే వెలువడుతున్న యోజన అభివృద్ధి మాసపత్రికకు సంపాదకుడిగా, డిఒపిటి ప్రాంతీయ సంక్షేమ అధికారిగా విధులు నిర్వహించారు. దూరదర్శన్ వార్తా విభాగాన్ని మరింతగా మెరుగ్గా తీర్చిదిద్దుతామని, ప్రభుత్వ పథకాలను దూరదర్శన్ ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడానికి కృషి చేస్తానని షఫి మహమ్మద్ తెలిపారు.

## వైసీపీ సీఎంగా.. భారతి

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ కు పెద్ద సమస్య వచ్చిపడిందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం ఉండకపోవచ్చని అంటున్నారు. ముఖ్యంగా న్యాయవాది, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సన్నిహితుడిగా ముద్రపడిన ఉండవల్లి అరుణ్ కుమార్ ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎందుకంటే జగన్ పై ఉన్న కేసులు తుది దశకు చేరుకున్నాయి. వీటితో పాటు కొత్త కేసులు కూడా మెడకు చుట్టుకునే అవకాశముంది. 2014 కు ముందు నమోదయిన క్విడ్ ప్రోకో కేసుల్లో ఇంకా తీర్పు వెలువడలేదు. దీంతో పాటు తాజాగా మద్యం కేసు కూడా మెడకు చుట్టుకునే అవకాశముందన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయంగా ఉంది. క్విడ్ ప్రోకో కేసులో జగన్ కు శిక్షపడితే ఇక 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని ఆయన చెబుతున్నారు.ప్రస్తుతం బీజేపీతో సయోధ్యగా కొనసాగిస్తున్నప్పటికీ టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లు కూడా మోదీ సర్కార్ పై వత్తిడి తెచ్చే అవకాశముంది. ఎందుకంటే గత ఎన్నికలలోనే జగన్ కు నలభై శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చకపోవడంతో కూటమి ప్రభుత్వంపై కొంత ప్రజల్లో అసహనం, అసంతృప్తి ఉంది. రానున్న నాలుగేళ్లలో సూపర్ సిక్స్ హామీలు చేసినా సహజంగా అధికారంలో ఉండే ప్రభుత్వ వ్యతిరేకత కొంత మూడు పార్టీలకు ఇబ్బందికరంగా మారుతుంది. జగన్ మాత్రం వచ్చే ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తారు. ఎవరితోనూ పొత్తుకు వెళ్లరు. ఈ విషయంలో మరో అనుమానానికి తావులేదుప్రస్తుతం కూటమిలో ఉన్న మూడు పార్టీలు కలసి పోటీ చేసినా ఏమాత్రం తేడా కొట్టినా ఓట్ల శాతం మారితే సీట్లు కూడా గల్లంతవుతాయి. అందుకే జగన్ పోటీ చేసే అవకాశం కోల్పోతే వైసీపీ నేతలు మానసికంగా సగం అపజయం పాలయినట్లేనన్న లెక్కలో ఉన్నారు. అదే సమయంలో ప్రజలు కూడా జగన్ కాకుంటే మరొకరు ఎవరికైనా ఇంతటి హైప్ లభించే అవకాశం ఉండకపోవచ్చన్న అంచనాలున్నాయి. అందుకే వైఎస్ జగన్ పై గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న క్విడ్ ప్రోకో కేసులలో కనీసం రెండు మూడేళ్లు శిక్షను విధించినా పోటీ చేయడానికి అనర్హత వేటు పడే అవకాశముందని కూడా ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఇప్పటికే ఈ కేసుల విచారణ లో వేగం పుంజుకుందిఈ నేపథ్యంలోనే ఏ మాత్రం జైలుశిక్ష పడితే ఇక జగన్ కు 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండదన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ విశ్లేషణగా ఒక టీవీ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూను బట్టి తెలుస్తోంది. అప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో వైఎస్ భారతిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాల్సి ఉంటుంది. జగన్ ను కట్టడి చేయాలన్నా, వైసీపీ నుంచి ముప్పు తప్పించుకోవాలనుకున్నా జగన్ కు శిక్షపడటం ఒక్కటే మార్గం. శిక్షపడితే ఎవరూ ఏమీ చేయకుండానే జగన్ పార్టీ సులువుగా దెబ్బతినే అవకాశాలున్నాయి. అందుకే ఈ విషయం తెలిసిన కొందరు సీనియర్ నేతలు, జగన్ కు సన్నిహితంగా ఉన్న లీడర్లతో పాటు బంధువులు కూడా పార్టీని వీడి వెళ్లారంటున్నారు. అయితే అది న్యాయస్థానంలో ఉండటంతో మరి జగన్ విషయంలో జరుగుతున్న ఈ ప్రచారం ఎంత వరకూ నిజమవుతుందన్నది చూడాలి.

## గర్భం కాని గర్భం... 9 నెలల తర్వాత అసలు రహస్యం

**రాజమండ్రి :** అమ్మా.. అనే పిలుపు మహిళల జీవితంలో ఎంతో అమూల్యమైనది. అమ్మతనంతోనే తమ జీవితం పరిపూర్ణమవుతుందని ఎంతో మంది మహిళలు నమ్ముతారు. అయితే, ప్రస్తుతమున్న కాలంలో అమ్మతనం అనేది చాలా మంది మహిళలకు అంత సులువుగా దొరకట్లేదు. సంతానలేమి సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. పెళ్లైన ఎన్నో జంటలు సంతానం కోసం ఏళ్లపాటు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇదే పరిస్థితి ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలానికి చెందిన ఓ మహిళకు ఎదురైంది. పెండ్లి జరిగి ఏళ్లు గడుస్తున్నా గర్భం దాల్చకపోవటంతో ఇరుగుపొరుగులు, ఇంట్లోవాళ్ల మాటలు భరించలేక ఆ మహిళ ఎవ్వరూ ఊహించని సాహసానికి ఒడిగట్టింది. దీంతో తొమ్మిది నెలలు మానసిక యాతన అనుభవించింది.దేవీపట్నం మండలంకు చెందిన జంటకు పెళ్లి జరిగి తొమ్మిదేళ్లు అయినా సంతానం కలగలేదు. దీంతో మహిళ సంతానలేమి కారణంగా సూటిపోటి మాటలు ఎదర్కోక తప్పలేదు.

## సంపాదకీయం

# వ్యాధులకు మూలం పోషకాహార లోపం

ఈరోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృధా చేస్తారు. దీనికి సంబందించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆహార దినోత్సవం జరుపు కుంటారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ(ఔనూ), ఇతర సంబంధిత సంస్థల ప్రాయోజకత్వంలో జరుపుకునే ప్రపంచ ఆరోగ్య అవగాహన దినం. 1948లో, ఔనూ మొదటి ప్రపంచ ఆరోగ్య సభను నిర్వహించింది. 1950 నుండి ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 ను జరుపుకోవాలని అసెంబ్లీ నిర్ణయించింది. ఔనూ స్థాపనకు గుర్తుగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్యానికి ప్రధాన ప్రాముఖ్యత ఉన్న అంశంపై ప్రపంచవ్యాప్త దృష్టిని ఆకర్షించేటట్లు ఈ సంస్థ చూస్తుంది. ప్రతి ఏటా 150 కంటే ఎక్కువ దేశాలలో ఆహార దినం పాటిస్తున్నారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా... కడుపు నింపు కోవడానికే. కోటి విద్యలు కూటి కోరకే... అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకుంటే... ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగు తామనో, లావు అయి పోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్తలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురు కుంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఈ రోజు ప్రపంచ ఆహార దినోత్సవం. ఈ సందర్భంగా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఈ ఆహార దినోత్సవం సందర్భంగా ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదం పప్పు, వాల్ నట్స్ వంటిని ప్రతి రోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50శాతం కేలరీలు అందిస్తున్న పంటలు 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే.. అప్పటి నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గుచూపడం... ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటు లోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాలవల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోవే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పు ధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, లక్షల, కోట్ల పంచ వర్ష ప్రణాళికలు ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనీర్లు కావటానికి ఉపయోగపడ్డాయి తప్ప, సగటు మనిషి ఆకలి తీర్చటంలో విఫలమయ్యాయి. దేశ స్థూల జాతీయాదాయం చూపి చంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతో పాటు, జాతులకు ఆహార భద్రత కల్పించటంలో విఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడి ఆహార భద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజాస్వామ్య వ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవటంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకు పోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లో కాకుండా ఆచరణతో కూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు,జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.

# వ్యక్తిత్వానికి



1929 ఏప్రిల్ 8 తేదీన ప్రజారక్షణ, వ్యాపార వివాదల చట్టాల ఆమోదానికి నిరసనగా భగత్ సింగ్, బతుకేస్వర్ దత్‌తో కలిసి కేంద్రీయ విధాన సభ లోకి బాంబులు విసిరారు. భగత్ సింగ్ (1907 సెప్టెంబరు 28 - 1931 మార్చి 23) భారత స్వాతంత్ర్య సమర యోధుడు, కరుడుకట్టిన ఉద్యమ కారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమములో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో ఆయన ఒకడు. ఆ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా నేటికీ కొనియాడబడుతున్నాడు. భగత్ సింగ్ పూర్వపు పంజాబ్‌లో, ప్రస్తుత పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలోని సంధు ఝూట్ కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్ , విద్యావతి దంపతులకు జన్మించాడు. భగత్ అనే పదానికి “భక్తుడు” అని అర్థం. భగత్ సింగ్ మూడేళ్ళ పిల్లాడిగా ఉన్నప్పుడు తండ్రి కిషన్ సింగ్, భగత్ సింగ్‌ను చంకకెత్తుకొని, కొత్తగా వేస్తున్న తోటను చూడ్డానికి పొలాల్లోకి వెళ్ళాడు. వెంటనే కిందికి దిగిన భగత్ సింగ్ ఆ మట్టిలో ఆడుకుంటూనే చిన్న చిన్న గడ్డిపరకలను నాటడం మొదలు పెట్టాడు. తండ్రి “ఏం చేస్తున్నావ్ నాన్నా” అని ప్రశ్నిస్తే, భగత్ సింగ్ ‘తుపాకులు నాటుతున్నా’ అని బదులిచ్చాడు. భవిష్యత్తుకు బాల్యం మొలకలు వేసే వయస్సులో తుపాకులను మొలకెత్తించాలని చూడడం ఆయన వ్యక్తిత్వానికి మచ్చుతునక. 13 ఏళ్ల ప్రాయంలోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణో ద్యమానికి సింగ్ ప్రభావితుడ య్యాడు. ఆ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురుతిరిగిన భగత్ ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు, బ్రిటీషు దిగుమతి దుస్తులను తగులబెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడు. లాలా లజ్‌పత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928 లో భారత్‌లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసింది. భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగిం పుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనం గా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమి స్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెం డెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీ తో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చని పోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. అయితే పొరపాటు గుర్తింపు కారణంగా డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొర పాటుగా స్కాట్ అనుకుని, జైగో పాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. దాంతో పోలీసుల కంటపడకుండా ఉండటానికి భగత్ లాహోర్ పారిపోయాడు. గుర్తు పట్టకుండా ఉండటానికి గడ్డాన్ని గీసుకోవడం, వెంట్రుకలు కత్తిరించుకోవడం ద్వారా సిక్కు మత విశ్వాసాల ఉల్లంఘనకు సింగ్ పాల్పడ్డాడు. భగత్ సింగ్ వంటి విప్లవకారులను అణచివేయడం కోసం భారత రక్షణ చట్టమును తీసుకు రావడం ద్వారా పోలీసులకు బ్రిటీష్ ప్రభుత్వం మరింత అధికారం కల్పించింది. ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అది ఆమోదితం కానున్న కేంద్ర శాసనసభపై బాంబు పేలుడుకు హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘం వ్యూహరచన చేసింది. బాంబు పేలుడుకు భగత్ సింగ్ ప్రయత్నించకుండా మరో ప్రముఖ విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ అడ్డుకున్నాడు. అయితే సింగ్ ఆశయాలను అంగీకరించే విధంగా మిగిలిన పార్టీ సభ్యులు ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చారు. శాసనసభ వసారాపై భగత్ సింగ్‌తో పాటు మరో విప్లవకారుడు 8 ఏప్రిల్ 1929న సింగ్, దత్‌లు బాంబు విసిరి, “ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తు పలు కరపత్రాలను వెదజల్లారు. కేంద్ర అసెంబ్లీ ఆవరణలో కరపత్రం విసిరివేత, బాంబు దాడి వల్ల ఏ ఒక్కరూ మరణించడం గానీ గాయపడటం గానీ జరగలేదు. తమ వ్యూహంలో భాగంగా ఉద్దేశ్యపూర్వకంగానే జాగ్రత్తలతో దాడి చేసినట్లు సింగ్, దత్ అంగీకరించారు. బాంబు గాయపరిచేటంత శక్తివంతమైంది కాదని బ్రిటీష్ ఫోరెన్సిక్స్ విచారణాధికారులు కూడా తేల్చిచెప్పారు. వాస్తవానికి బాంబు జనాలకు దూర బాంబు దాడి తర్వాత సింగ్, దత్ ఇద్దరూ లొంగిపోయారు. సింగ్ అరెస్టు అనంతరం శాసనసభ పేలుడుపై విచారణ నేపథ్యంలో జే. పీ. సాండర్స్ హత్య వెనుక ఆయన హస్తంపై బ్రిటీష్ ప్రభుత్వం ఆరా తీసింది. హత్యకు సంబంధించి భగత్ సింగ్, రాజ్‌గురు , సుఖ్‌దేవ్‌లపై అభియోగాలు మోపారు. భారత స్వాతంత్ర్యానికి తన గళాన్ని వినిపించుకునేందుకు న్యాయస్థానాన్నే ఒక ప్రచార వేదికగా మలుచుకోవాలని భగత్ సింగ్ నిర్ణయించుకున్నాడు. హత్యా నేరాన్ని అంగీకరించిన ఆయన విచారణ సమయంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రకటనలు చేశాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చి నందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. ఝెతీత్ఖుత్ శీట జుఇవఎబ్ఆశీఅ రాఅ రావత్వఅవెవ రాట ఐమ్ఘ్ష్ర అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి.


# ప్రజా సమస్యలను వెలికి తీసిన చైతన్యయాత్ర



విశాలమైన సముద్రతీర ప్రాంతం, అపారమైన ప్రకృతి వనరులు, పరిశ్రమలకు, వాణిజ్యానికి అన్నింటా అనువుగా ఉండే ప్రాంతం కాకినాడ జిల్లా. కాని ప్రజలకు కనీస అవసరాలు కూడా తీర్చలేని స్థితిలో ప్రభుత్వాల పాలన సాగుతోంది. మార్చి 7 నుంచి రెండు రోజుల పాటు సిపిఎం నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో ప్రజలు ఏకరువు పెట్టిన సమస్యలే దీనికి నిదర్శనం. రాష్ట్రంలో మొట్టమొదటిగా సిపిఎం ప్రజాచైతన్య యాత్ర కాకినాడ జిల్లా నుంచి ప్రారంభమైంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో పాటుగా రాష్ట్ర కేంద్రం నుంచి ఎం.హరిబాబు, కాకినాడ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్ సహా 20 మంది, జిల్లా కమిటీ సభ్యులు, కార్మికులు సైకిల్ యాత్రలో భాగంగా ఊరూరా తిరిగి సమస్యలను పరిశీలించారు. సుందరయ్య భవన్ నుంచి మొదలైన యాత్ర జగన్నాథపురం వంతెన మీదుగా తూరంగి డ్రైవర్స్ కాలనీకి చేరుకుంది. కాలనీవాసులు మంచినీటి సమస్యపై పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. తమకు సరఫరా అయ్యే మంచినీటి ట్యాంక్ క్లీనింగ్, నీటి సరఫరా అధ్వాన్నంగా ఉందని తెలిపారు. నెలకు రూ.1000 నుంచి రూ.1,200 మంచి నీటికే ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలిచ్చినా సమస్య పరిష్కారం కావడం లేదని తెలిపారు. పగడాల పేట వద్ద మత్స్యకారులు యాత్ర బృందానికి తమ సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. సముద్రంలో చమురు కార్యకలాపాల నేపథ్యంలో వేట తగ్గిపోయిందని, కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం రావట్లేదన్నారు. ఇతర మండలాల్లో మత్స్యకార కుటుంబాలకు ఇస్తున్న రీతిలో ఏడాదికి రూ.70 వేల నష్టపరిహారం ఇవ్వాలని, సర్వే చేసి మత్స్యకార కుటుంబాలను గుర్తించాలని కోరారు. కరప మండలం పగడాల పేట గ్రామానికి చెందిన మత్స్యకారులు, గ్రామ పెద్దలు, సొసైటీ నాయకులు యాత్ర బృందానికి వినతిపత్రం అందించారు. మార్కెట్లో వ్యాపారం చేసుకునే వారికి ఐస్ బాక్సుల కొనుగోలుకు రుణాలు వచ్చేలా చూడాలని కోరారు. అనంతరం యాత్ర గురజనాపల్లి సెంటర్ మీదుగా తాళ్ళరేవు మండలం చొల్లంగి గ్రామానికి చేరుకుంది. ఇళ్ల స్థలాల సమస్యపై గ్రామస్తులు వినతిపత్రం అందించారు. తమకు ఉపాధి దొరకడం లేదని ఉపాధి పనులు పెంచాలని మహిళా కూలీలు కోరారు. అనంతరం చొల్లంగి పేటలోని నర్సరీలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు తమకు పనులు సరిపోవడం లేదని, వ్యవసాయ పనులు కూడా లేవని తెలిపారు. కూలి పెంచాలని కోరారు. యుపిఎ ప్రభుత్వంలో సిపిఎం భాగస్వామిగా ఉన్న కాలంలో ఉపాధి హామీ చట్టం తేవడానికి చేసిన కృషిని ఈ సందర్భంగా విఎస్ఆర్ వివరించారు. ఈ చట్టంపై జరుగుతున్న దాడిని తిప్పి కొట్టి, చట్టాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం చొల్లంగి పేటలోని కొబ్బరిచెట్టు పేట కాలనీని సందర్శించారు. అక్కడ కాలనీవాసులు డ్రెయిన్లు లేక ఇళ్ల దగ్గర నిలిచిపోయిన మరుగు నీటిని చూపించారు. మురుగుతో వ్యాధులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర అమలు ఇక్కడ కనిపించట్లేన్నారు. తమకు మూడు నెలలుగా కరెంటు బిల్లులు అధికంగా వస్తున్నాయని, వాడుకున్న కరెంటు యూనిట్ల కంటే 5 రకాలు చార్జీలు పేరుతో వేసిన బిల్లే ఎక్కువగా ఉందని జి.వేమవరం మహిళలు వాపోయారు. వంద యూనిట్లు వాడుకుంటే రూ.3,500 బిల్లు వచ్చిందిని తెలిపారు. కొత్తూరు ఎస్సి కాలనీలో పెద్దలతో, కొత్తూరు మహాలక్ష్మి గుడి ఆవరణలో మత్స్యకార పెద్దలతో బృందం సమావేశమైంది. 2024 వేట నిషేధ పరిహారం నేటికీ రాలేదని మత్స్యకారులు తెలిపారు. బోట్లకు రిజిస్ట్రేషన్ చేయించకపోవడంతో వేటకు వెళ్లే చాలా మంది పేర్లు నమోదు కాలేదని తెలిపారు. సొసైటీలకు ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందించాలని వారు వినతిపత్రం అందించారు. పటవల గ్రామంలో కౌలు రైతులు వినతి పత్రం ఇచ్చారు. కౌలు రైతులకు పంట పెట్టుబడి సాయం ఇవ్వడం లేదని, కులం పేరున ఒసిలకు భరోసా ఇవ్వడం లేదని తెలిపారు. పాత కోరంగి వెళ్లడానికి నిర్మించిన రోప్ వే స్థానంలో పర్మినెంట్ బ్రిడ్జి నిర్మించాలని, ఆక్వా పరిశ్రమల కాలుష్య కారకాలు కోరంగి నదిలో కలిసి పాత కోరంగి పంట కాలువలోకి వచ్చి తమ పంట పొలాల్లో దిగుబడి తగ్గిపోతుందని, దీన్ని నివారించాలని గ్రామస్తులు కోరారు. ప్రతాప్ నగర్ కాలనీలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఉపాధి లేక గ్రామంలో నిరుద్యోగులు పెరిగిపోతున్నారన్నారు. తాళ్లరేవు పంచాయతీ మాధవ రాముడు పేట శ్రీరామ నగర్‌లో మురుగునీటి పరిస్థితిని ప్రజలు బృందానికి చూపించారు. రెడ్డివారి పేట ప్రజలు బృందంతో మాట్లాడుతూ జల్ జీవన్ పథకం ద్వారా ఇంటింటికీ కొళాయిలు వేశారని, కాని వీటి నుంచి నేటికీ నీరు రాలేదని వాపోయారు. నీరు లేక ఎండిపోతున్న చేలను రైతులు బృందానికి చూపించారు. దశాబ్దాలుగా అన్ని కులాల వారు ఇక్కడ సాగు చేసుకుంటున్నారని, నేటికీ భూమిపై హక్కు పత్రాలు ఇవ్వలేదని రైతులు వాపోయారు. సాగునీటి కోసం తాళ్లరేవు ఇరిగేషన్ ఆఫీస్ దగ్గర రైతులు చేస్తున్న ఆందోళనకు ప్రజా చైతన్య యాత్ర బృందం మద్దతు తెలిపింది. సిపిఎం, కౌలు, రైతు సంఘం నాయకులు సాగునీటి కోసం వారం రోజులుగా చేస్తున్న ఆందోళనలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దృష్టికి రైతులు తీసుకొచ్చారు. ఆయన అధికారులకు ఫోన్ చేసి సమస్యను వివరించారు. అనంతరం అధికారులు స్పందించారు. మోటార్లతో నీటిని తోడి చేలకు అందించే చర్యలు చేపట్టారు. నీలపల్లి పంచాయతీ సిద్ధార్థ నగర్ శ్మశాన సమస్యను పరిశీలించారు. మండలంలో సాగునీటి సమస్యకి కారణంగా వున్న ఇంజరంలోని ఆర్ అండ్ బి వంతెన నిర్మాణాన్ని పరిశీలించారు. కాలువపై అడ్డంగా నిర్మించిన చప్టా కారణంగా నీరు రావట్లేదని రైతులు బృందానికి తెలిపారు. తక్షణమే వంతెన నిర్మించాలని కోరారు. అనంతరం జార్జి పేట పంచాయతీ తూర్పు పేటలో కోరంగి కంపెనీ భూములు సమస్యపై ప్రజలు బృందానికి వివరించారు. తాళ్ళరేవు పంచాయతీ రచ్చవారిపేట మత్స్యకార గ్రామంలో సమస్యలను వివరించారు. కోరంగి కాలువలోకి ఆక్వా కంపెనీలు వ్యర్థాలను వదిలేస్తున్నాయని, దాంతో నీరు కలుషితమై కాలువలో చేపల వేటకు వీలు లేకుండా పోయిందన్నారు. కరప మండలం, కాజులూరు మండలాల్లోనూ ప్రజా చైతన్య యాత్రలు జరిగాయి. కరపలోని నక్క వారి పేటలో విషజ్వరాలు ప్రబలిన ప్రాంతంలో బృందం పర్యటించిది. ఇక్కడ వందకు పైగా దళితుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించాలని ఎంపిడిఒకు వినతిపత్రం అందించారు. కాజులూరు మండలం ఒంటితాడి గ్రామంలో మత్స్యకారుల కాలనీలో తీవ్ర తాగునీటి సమస్యను బృందం గుర్తించింది. స్థానిక సమస్యలపై సిపిఎం కృషి ప్రారంభమైంది. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది. ప్రజలు కూడా ఇందులో భాగస్వాములైతే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.

# వటపత్రశాయి అలంకారంలో కోదండరాముని వైభవం





**ఏప్రిల్ 8,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం ఉదయం వటపత్రశాయి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం.. జలప్రళయం సంభవించినపుడు శ్రీమహావిష్ణువు మర్రి ఆకుపై తేలియాడుతూ చిన్న శిశువుగా దర్శనమిస్తారు. కుడికాలి బొటనవేలిని నోటిలో పెట్టుకుని ఆస్వాదిస్తుంటారు. ఈ ఘట్టాన్ని గుర్తుచేస్తూ శ్రీమహావిష్ణువు అవతారమైన శ్రీరాముడు భక్తులకు కనువిందు చేశారు. భక్తుల కష్టాలను కడతేర్చేందుకు ఎప్పుడూ ముందుంటానని స్వామివారు ఈ అలంకారం ద్వారా తెలియజేస్తున్నారు. వటపత్రశాయి మహిమను అన్నమయ్య తన సంకీర్తనల్లో చక్కగా వర్ణించారు. వాహ నసేవలో ఆలయ డెప్యూటీ ఈవో నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు




## : కమిషనర్ ఎన్.మౌర్య.

**ఏప్రిల్ 8,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** నగరంలో ప్రజలకు వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 17 వార్డు లో గల దాసరి మఠం, పలణి థియేటర్ సందు తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పలు చోట్ల బోర్లు మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. వినియోగంలో లేని బోర్లలోని నీరు త్రాగడం వలన వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. వినియోగిస్తున్న వాటిని మరమ్మతులు చేయించాలని అన్నారు. అలాగే ప్రజలకు సురక్షితమైన నీరు అందించేలా అధికారులు చూడాలని అన్నారు. ఎండాకాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వీధికి, ఇంటికి చెత్త బండి వెళ్ళి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని అన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ మహేష్, ఏసిపి బాలాజీ, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనాథ్ రెడ్డి, సర్వేయర్ కోటేశ్వర రావు, తదితరులు ఉన్నారు.

# పి.ఆర్.ఎస్.ఐ తిరుపతి చాప్టర్ ఛైర్మన్‌గా డా.జిఎస్.ప్రసాద్.




**ఏప్రిల్ 8,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** పబ్లిక్ రిలేషన్స్ సొసైటి ఆఫ్ ఇండియా (పి.ఆర్.ఎస్.ఐ) తిరుపతి ఛాప్టర్ ఛైర్మన్‌గా డా.జిఎన్.ప్రసాద్ ఎన్నిక య్యారు. ఇటీవల జరిగిన పిఆర్ఎస్ఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో రెండేళ్ల కాలపరి మితితో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చాప్టర్ ముఖ్య సలహాదారులుగా టిటిడి చీఫ్ పిఆర్వో డా..టి.రవి, చాప్టర్ వ్యవస్థాపక అధ్యక్షుడు రమాకాంత శర్మ వ్యవహరి స్తారు. పిఆర్ఎస్ఐ ఛైర్మన్‌గా ఎన్నికైన డా.ప్రసాద్ ఆంధ్రా బ్యాంకులో మేనేజరుగా, బ్యాంకు ప్రధాన కార్యాలయంలో పీఆర్వోగా సేవలందించి విఆర్ఎస్ తీసుకున్నారు. పబ్లిక్ రిలేషన్స్‌లో పిహెచ్‌డి చేసి డాక్టరేట్ అందుకున్నారు. స్విమ్స్ కమ్యూనిటి మెడిసిన్ విభాగంలో ప్రజాసంబంధాల అధికారిగా సేవలందిస్తున్న దుద్యాల చంద్రమోహన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అదేవిధంగా కోశాధికారిగా టిటిడి శ్వేతలో అతిథి ఉపన్యాసకులు కాపా మధుసూదన్, ఉపాధ్యక్షురాలిగా శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ పీఆర్వో శ్రీరజని, సహాయ కార్యదర్శిగా సంస్కార్ రాజేష్, కార్యవర్గ సభ్యులుగా శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డా. సి.స్వరాజ్యలక్ష్మి, ప్రముఖ రచయిత ఆర్సీకె రాజు, వ్యక్తిత్వ వికాస నిపుణులు వివి.సుబ్రహ్మణ్యం, సీనియర్ జర్నలిస్టు డా.పుత్తా ఎర్రంరెడ్డి ఎన్నికయ్యారు. కాగా, పిఆర్ఎస్ఐ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఛైర్మన్, కార్యదర్శితో పాటు మాజీ ఛైర్మన్ కె.శ్రీనివాసరావును ఎన్నుకున్నారు.పబ్లిక్ రిలేషన్స్ సొసైటి ఆఫ్ ఇండియా తిరుపతి ఛాప్టర్ గత 35 సంవత్సరాలుగా రాయలసీమలో ప్రజాసంబంధాల వ్యాప్తికి విశేష కృషి చేస్తోంది. పలు సంస్థల పిఆర్వోలకు వృత్తి నైపుణ్యం పెంచేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇంజినీరింగ్, ఐటి, మేనేజ్‌మెంట్ విద్యార్థులతో పాటు వివిధ సంస్థల ఉద్యోగులకు ప్రజాసంబంధాల ప్రాముఖ్యతను తెలియ జేసి వారు ఉన్నతంగా ఎదిగేందుకు దోహదం చేస్తోంది.

## తెలుగుజాతి గొప్పదనాన్ని మా తెలుగు తల్లి మల్లెపూదండ పాటలో తెలియజేసిన గొప్ప సాహితీవేత్త శంకరంబాడి సుందరాచార్యులు

రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి.




**ఏప్రిల్ 8,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గేయం మా తెలుగు తల్లికి మల్లెపూదండ గేయాన్ని రచించిన రచయిత సాహితీవేత్త శంకరంబాడి సుందరాచార్యుల 48వ వర్ధంతిని పురస్కరించుకొని తిరుపతి లక్ష్మీపురం కూడలిలోని ఆయన విగ్రహానికి రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకరంబాడి సుందరాచార్యులు బహుముఖ ప్రజ్ఞాశాలి అని పేర్కొన్నారు. బ్రతుకుతెరువు కోసం అనేక ఉద్యోగాలు చేసినా ఆయన ఎక్కడ ఆత్మవిశ్వాసాన్ని వదులుకోలేదన్నారు.. మదనపల్లిలో విద్యాభ్యాసం చేసి తిరుపతిలోని నివాసమంటూ అనేక రచనలు చేశారని గుర్తు చేశారు. ఆయన రచనలు తెలుగు భాష సాహిత్యాన్ని ఇనబడింపజేశాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగస్తలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కార్యదర్శి కే ఎన్ రాజా, సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి రాజశేఖర్ రెడ్డి విజయభాస్కర్ రెడ్డి జయంత్ కుమార్ మల్లారపు రవి ప్రసాద్ లోక ప్రభాకర్ నాయుడు పనిభూషణ రెడ్డి మల్లారపు వాసు కన్నప్ప గారి కేశవుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీ.ఈ.వో



**ఏప్రిల్ 8,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి రూరల్ తిరుచానూరు వద్ద స్థానికంగా ఉన్న శిల్పారామంను మంగళవారం ఆంధ్రప్రదేశ్ శిల్పారామం సి.ఈ.ఓ వి. స్వామి నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి తగు సూచనలు చేశారు. విలేజ్ మ్యూజియంను మరింత సుందరంగా తయారు చేయాలని, ఎంట్రన్స్ లో చిన్న పాండ్ తోటి బుద్ధ విగ్రహాని పెట్టి అలాగే స్టాల్స్ దగ్గర చిన్న వాటర్ ఫౌంటైన్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలంకరణ పెంచాలని. శిల్పారామంలో పచ్చదనం మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు..అనంతరం శిల్పారామం సి.ఈ.ఓ, పరిపాలన అధికారి సుధాకర్ తో పాటుగా జిల్లా కలెక్టర్ డా ఎం వెంకటేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శిల్పారామం క్యాలెండర్ ను అందజేసి శిల్పారామం లో జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

## గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ (డి సి ఓ)ను మర్యాదపూర్వకంగా కలిసిన: వై ఎస్ ఈ ఎస్ కంప్యూటర్స్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న



**గుంతకల్లు ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):**ఉమ్మడి అనంతపురం జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ విజయలక్ష్మి దంపతులను మంగళవారం యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ (వై ఎస్ ఈ ఎస్) డైరెక్టర్ టి.జయన్న కసాపురం లో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.కసాపురం ఆంజనేయస్వామి దైవ దర్శనానికి వచ్చిన జిల్లా కన్వీనర్ (డి సి ఓ)ను జయన్న ఘనంగా సన్మానించి స్వామివారి లడ్డు ప్రసాదం ను అందచేశారు.ఈ సందర్భంగా జయన్న మాట్లాడుతూ తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు గురించి వివరించారు.జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ మీ లాంటి వారు సమాజానికి చాలా అవసరం.మీ సేవా కార్యక్రమాలు చాలా అభినందనీయం అని ప్రశం సించారు.ఈ కార్యక్రమం లో కిషోర్ (ఫోటో గ్రాఫర్), రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.వి.యూలో నేడే సాంప్రదాయ ఔషధం పై అంతర్జాతీయ సదస్సు



**ఏప్రిల్ 8,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ వృక్ష శాస్త్ర విభాగం మరియు పారంపర్య వైద్య మహాసంఘం సంయుక్తంగా “సాంప్రదాయ ఔషధం : ఆధునిక మరియు సహజ చికిత్సల ఏకీకృత విధానం” అనే అంశంపై నేటి నుంచి 11 వరకు మూడు రోజులపాటు అంతర్జాతీ సదస్సును నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు ఆచార్య జె. కామాక్షమ్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వివిధ దేశాల, రాష్ట్రాల వృక్ష శాస్త్ర పరిశోధకులు, పారంపర్య వైద్య నిపుణులు దాదాపు 400 మంది పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.

# ఆశా కార్మికులను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలి

**– 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలి**
**– ఏ ఐ టి యు సి**
**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే జీవోల రూపంలో అమలుపరచాలి**






**ఏప్రిల్ 8,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆశ డే ల లో పిహెచ్ సీ పరిధిలో ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చాముండేశ్వరి హేమలతాలు మాట్లాడుతూ ఆశా కార్మికులను ప్రభుత్వ మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలని అప్పటివరకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని .నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలని 5 జి సెల్ ఫోన్ లు ఇవ్వాలని. 14 యాప్ లు 26 పనులు ఆశా వర్కర్లు నిర్వహిస్తున్నారని పని భారం పెరిగిపోతున్నదని .డీ ఎం హెచ్ ఓ గారి సంతకంతో ఆశా వర్కర్ల అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆశాలు చనిపోతే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని మట్టి ఖర్చులకు 20వేల రూపాయలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన జీతాల పెంపు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉద్యోగ గుర్తింపు 180 రోజుల మేటర్నిటీ సెలవులు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల పెంపు మెడికల్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సదుపాయాలను ఆశా వర్కర్లకు వర్తించే విధంగా జీవోలు వెంటనే విడుదల చేయాలని. పెండింగ్ లో ఉన్న ఆశా వర్కర్స్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఏఎన్ఎం ఉద్యోగాల నోటిఫికేషన్ ను వెంటనే విడుదల చేయాలని. ఆశా వర్కర్స్ లో ఏఎన్ఎం–జిఎన్ఎమ్ పూర్తిచేసిన వారికి ఆశాలలో వారి సర్వీసును పరిగణలోకి తీసుకొని ఆ సర్వీసును అప్రెంటీస్ గా పరిగణలోకి తీసుకొని ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి అని వారు కోరారు. అదేవిధంగా ఆశాలకు 10 లక్షల రూపాయల గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని రికార్డులను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని టిఏ డిఏ సౌకర్యాలు కల్పించాలని వారు కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పీహెచ్సీ పరిధిలో గల మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రాన్ని స్థానిక నాయకులు అందివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం నాయకులు.. తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే హేమావతి ఏ చాముండేశ్వరిలు.. సత్యవేడు ప్రాంతంలో వాణి..రాములమ్మ. పుత్తూరు ప్రాంతంలో ధనలక్ష్మి మారెమ్మ.. నారాయణవనం నాగజ్యోతి.. వనమాల పేట నవనీత లీలావతి ..కాళహస్తి ప్రాంతంలో ప్రేమ శశిరేఖ.. గూడూరు ప్రాంతంలోజరీనా. పెంచలమ్మ.ప్రసన్న. తిరుపతి ప్రాంతంలో . మునీశ్వరి. చంద్రగిరి ప్రాంతంలో ధనలక్ష్మి కుమారి.. భాగ్యలక్ష్మి పరమేశ్వర మంగళం.. మరియు వల్లెమ్మ.. ప్రమీల సుమతి. మంగళం అన్నపూర్ణ.. కమ్మపల్లి.. కుప్పం బాదురు తదితర ప్రాంతాలలో కార్యక్రమం జరిగింది.

# మార్క్ శంకర్ బాబు త్వరగా కోలుకోవాలి

**– జనసైనికులు**



**ఏప్రిల్ 8,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిన్న తనయుడు మార్క్ శంకర్ బాబు సింగపూర్ లో తను చదువుతున్న స్కూల్ లో అగ్ని ప్రమాదానికి గురై, గాయాల పాలయ్యారు. మంగళవారం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి అలిపిరి పాదాల చెంత కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించి, టెంకాయలు కొట్టి.. మార్క్ శంకర్ బాబు త్వరగా కోలుకోవాలని తిరుపతి జనసేన పార్టీ నాయకులు మొక్కలు మొక్కడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకవైపు కన్న బిడ్డకు ప్రమాదం జరిగిందని తెలిసినప్పటికీ.. ప్రజలకు ఇచ్చిన మాట ముఖ్యమని, షెడ్యూల్లో ఉన్న కార్యక్రమాలను ముగించుకుని సింగపూర్ కు వెళ్తానని మా అధినేత పవన్ కళ్యాణ్ అనడం చూస్తుంటే.. ఆయన ప్రజల కోసమే పుట్టిన ప్రజా నాయకుడు అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఆయన కుటుంబ సభ్యులకు ఆ దేవదేవుడు ఎప్పుడూ అండగా ఉంటాడని వారికి అంతా మంచే జరుగుతుందని రాజా రెడ్డి ఆకాంక్షించారు. గతంలో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేని సమయంలో వారికి అన్నం పెట్టి పవన్ కళ్యాణ్ ఆదుకొని వారికి అండగా నిలబడ్డారని, ఆ మంచితనమే ఇప్పుడు ఆయన బిడ్డను సింగపూర్ లోని భవన నిర్మాణ కార్మికులు కాపాడడానికి కారణమైందని జనసేన నాయకులు గుర్తు చేశారు. ఈ క్రమంలో.. ఆ పార్టీ ముఖ్య నేతలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు

# ఘనంగా పైడితల్లి అమ్మవారి పండుగ చేద్దాం





**– జూన్ 15,16,17 తేదీలలో పండుగ నిర్వాహణకు చర్చలు**
**– దిగ్విజయంగా నిర్వహించేలా సన్నాహాలు**
**– ఆలయ ప్రాంగణం వద్ద సమావేశమైన సభ్యులు**
**– పలు అంశాలపై క్షేత్రస్థాయిలో చర్చించిన పైడితల్లి అమ్మవారి పండుగ కమిటీ**
**– వివిధ కమిటీలుగా విభజించి ,భాద్యతలు అప్పగింత**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం , కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ పొందూరు పైడితల్లి అమ్మవారి పండుగను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు పైడితల్లి అమ్మవారి పండుగ కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణం వద్ద పండుగ నిర్వాహణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ సభ్యులు అందరూ కలిసి సమావేశం నిర్వహించారు. పండుగను దిగ్విజయంగా జరిపేందుకు కావల్సిన అంశాల గురించి , చేయవలసిన ఏర్పాట్లు గురించి విపులంగా చర్చించారు. అనంతరం సభ్యులను కమిటీలుగా విభజించి వారికి పలు భాద్యతలను అప్పగించారు. 15 సంవత్సరాల తరువాత పొందూరు పట్టణంలో నిర్వహించే ఈ పండుగను రాష్ట్రస్థాయి లో గుర్తుండిపోయేలా చేయాలని అందుకు తగిన విధంగా ప్రతీ ఒక్కరూ సహకారం అందించాలని మానిటరింగ్ కమిటీ సభ్యులు సర్పంచ్ రేగిడి లక్ష్మి ,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ అనకాపల్లి శ్రీనివాస రావు ఉపాద్యాయులు మొగదాల రమణ రావు కోరుకొండ విజయ్ కుమార్ అనకాపల్లి శివ కుమార్, ఉప సర్పంచ్ అనకాపల్లి గోవింద రావు కోరారు. అమ్మవారిని గ్రామంలోకి తీసుకురావడం తో మొదలుకొని అప్పటి నుండి ఆచరించవలసిన కార్యక్రమాల గురించి క్షుణ్ణంగా పరిశీలించి చర్చలు జరిపారు. జూన్ 15,16 ,17 తేదీ లలో మూడు రోజుల పాటు జరిగే ఈ పెద్ద పండుగను ఎటువంటి విభేదాలకు తావులేకుండా అందరి సహకారంతో జరుపుకుందామని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య సమస్యలు, విద్యుత్ అంతరాయం ,త్రాగునీటి సమస్యలు లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సహకారం అందించాలన్నారు. సభ్యులందరూ వారికి కేటాయించిన భాద్యతలను నిర్విరామంగా నిర్వహించి ,పండుగ నిర్వహణలో విశేషమైన పాత్రను పోషించాలన్నారు. వివిధ భాద్యతలు అప్పగించిన కమిటీ సభ్యులు పండుగకు సంబంధించి ఏ నిర్ణయం తీసుకున్నా మానిటరింగ్ కమిటీ తో చర్చించాలన్నారు. 15 ఏళ్ళ తర్వాత నిర్వహిస్తున్న ఈ పండుగ ప్రతీ ఒక్కరికీ గుర్తుండిపోయేలా తరతరాలుగా వస్తున్న ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ అందరి సమన్వయంతో అట్టహాసంగా నిర్వహిద్దామని పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో అధికారుల యొక్క నిర్లక్ష్యం




**ప్రజా జ్యోతి తుగ్గలి:** అఖిల భారత యువ జన సమైఖ్య తెలియజేయడమేమనగా తుగ్గలి మండలం ఉపాధి హామీ పథకం అధికారులు వలసలు నివారించాలంటే అధికారులు కల్లబొల్లి మాటలు చెప్పడం దానిని కింద అధికారులు పట్టించుకోక పోవడం చాలా సిగ్గు చేటుగా మారింది అని జిల్లా ఉపాధ్యక్షులుకి హనుమేష్ గారు ఒక ప్రకటనలో తెలపడం జరిగింది. గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రమే ఉపాధి హామీ పథకానికి అర్హుల ఫీల్ అసిస్టెంట్లు కింద మేటీలు కూడా ప్రతి 50 జాబ్ కార్డులకు ఒకరు తీసుకోవాలని అది ప్రభుత్వం ఎప్పటి నుంచో చెబుతున్న కానీ తుగ్గలి మండలంలో ఉపాధి హామీ పథకం అధికారులు మాత్రం ఒకటి రెండు గ్రామాల్లో మాత్రమే మేటీలుగా ఏర్పాటు చేయడం జరిగింది మరి ఎక్కడ కూడా అధికారులు మేటీలనే ఏర్పాటు చేయకుండా ముద్ర నిద్ర వహిస్తున్నారని తక్షణమే అధికారులు మేటీలను ఏర్పాటు చేయాలని అదేవిధంగా కొన్ని గ్రామాలలో ఉపాధి హామీ పథకం నిర్వహించడం లేదు ఆ గ్రామాల్లో తక్షణమే ఉపాధి హామీ పథకం అమలు చేయాలని లేనియెడల ఉద్యమాల ద్వారా ఉద్యమిస్తామని తెలియజేయడం జరిగినది.

## నిర్మాణంలో ఉన్న పీఏసీ-5 భవనంలో అదనపు ఈవో తనిఖీలు



**ఏప్రిల్ 8,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుమలలో నూతనంగా నిర్మిస్తున్న యాత్రికుల వసతి సముదాయం (పీఏపీ–5) లో మంగళవారం టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.నూతన భవనంలో భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లపై ఆరా తీశారు. కళ్యాణకట్ట, డైనింగ్ హాల్, లాకర్ల ఏర్పాటు, మరుగుదొడ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అంతకుముందు అన్నమయ్య భవన్ లో పీఏసీ–5 నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత విభాగాల అధికారులతో అదనపు ఈవో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, హరీంద్రనాథ్, వెంకటయ్య, ఈఈలు వేణు గోపాల్, సుధాకర్, డీఈ చంద్ర శేఖర్, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు నిర్మాణం లో నాయకులు మధ్య ఆధిపత్య పోరు





**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం, ఏప్రిల్8, ప్రజాజ్యోతిన్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామం లో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నుండి 15 లక్షల నిధులు తో సిమెంట్ రోడ్డు వేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి రామారావు అన్నారు.ఇది ఇలా ఉంటేఅదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కైగాల శ్రీనివాస్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో మాట్లాడి నిధులు ద్వారా 15 లక్షల గ్రాంట్ మంజూరు చేయించామని అన్నారు. గ్రామ సర్పంచ్గా రోడ్లు తను వేయించుకున్నట్లు చెప్పుకుంటున్నారని అది వాస్తవం కాదని విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఇంతకీ ప్రభుత్వం నుండి నిధులు ఎవరు తెప్పించారు..?? రోడ్లు ఏ పార్టీకి చెందినవారు వేయించారో తెలియక అయోమయం పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. నాయకులు ఇలా ఎవరికి వారు చెప్పుకోవడం వల్ల గ్రామస్తులు వాస్తవం తెలుసుకోవడం కోసం తహతహలాడుతున్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



**తూర్పుగోదావరిజిల్లా, తాళ్ళపూడి మండలం,ఏప్రిల్8, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలోని మలకపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు న్యాయమైన గిట్టు బాటు ధర లభించేలా రైతులకు అవస్థలు లేకుండా పంటను నేరుగా ప్రభుత్వం ద్వారా నిర్వహించే ఈ కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని సరఫరా చేసి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు వ్యవస్థను సజావుగా నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టూ మెన్ కమిటీ సభ్యులు. తాసిల్దార్ భారతి, మండల వ్యవసాయ అధికారి రుచిత, మండల అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా అధికారుల సమన్వయంతో శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు





**- భక్తులకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు**
**- టీటీడీ ఈవో జె.శ్యామలరావు**
**భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు:**
**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**
**సీతారాముల కళ్యాణానికి పటిష్ట బందోబస్తు, పార్కింగ్ :**
**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**ఏప్రిల్ 8,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి)/ ఒంటిమిట్ట** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు కడప జిల్లా యంత్రాంగం, టిటిడి సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఈవో జె. శ్యామలరావు వెల్లడించారు. ఒంటిమిట్ట ఆలయ ప్రాంగణంలోని పరిపాలన భవనం సమావేశ మందిరంలో మంగళవారం ఈవో, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, శ్రీ సీతారాముల కళ్యాణానికి టిటిడి చేపట్టిన ఏర్పాట్లను వివరించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పణ

- శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా ఏప్రిల్ 11న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

**ఇంజినీరింగ్:**

- కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న గ్యాలరీలలో భక్తులు సౌకర్యవంతంగా కూర్చుని వీక్షించేందుకు ఏర్పాటు చేశాం.
- ప్రతి గ్యాలరీలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారామెడికల్, టిటిడి ఉద్యోగులు, పోలీసు, శ్రీవారి సేవకులు ఉండేలా చర్యలు చేపట్టాం.
- కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం తొలిసారిగా ప్రత్యేకంగా 28 క్యూయేస్క్ లు (కౌంటర్లు) ఏర్పాటు చేశాం.
- కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాం.
- ఆలయ ప్రాంగణంలో నడిచే భక్తులకు ఎండ వేడి ఉపసమనం కొరకు ఆలయ నాలుగు మాడ వీధులలో వైట్ పెయింట్ వేశాం.
- ఆలయ సమీపంలో 3 వేల మంది భక్తులు వేచి ఉండేందుకు, క్యూ లైన్లలో వెళ్ళేందుకు జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశాం.
- శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ఉండే భక్తులతో పాటు, కల్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా ఈ ఏడాది భక్తుల సౌలభ్యం కొరకు అత్యాధునిక టెక్నాలజితో 21 ఎల్ ఈడీ స్క్రీన్ లు ఏర్పాటు.
- ఆలయం , కల్యాణ వేదిక, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ కాంతులతో 38 వివిధ దేవతామూర్తుల ప్రతిమలు, భక్తులు సులువుగా గుర్తించేదెలా సూచిక బోర్డులు ఏర్పాటు చేశాం.

**నిఘా మరియు భద్రత:**

- టిటిడి విజిలెన్స్ విభాగం నుండి 350 మంది, జిల్లా పోలీస్ యంత్రాంగం నుండి 2500 మంది భద్రతా సిబ్బందితో పటిష్ట భద్రత.
- అదేవిధంగా 130 సిసి కెమెరాలు, 20 డ్రోన్ లు ఏర్పాటు.
- 4 ఫైర్ ఇంజన్లు, ఒక అత్యవసర వాహనాలతో పాటు అత్యవసర సేవలందించేందుకు ఫైర్, డిజాస్టర్ మేనేజ్మెంట్ టీంల ఏర్పాటు
- సాలాబాద్ జంక్షన్ నుండి సాయినగర్ వరకు దాదాపు 21 కి.మీ మేర లైటింగ్, సూచిక బోర్డులు, మొబైల్ పెట్రోలింగ్, పర్యవేక్షణ టీంలు ఏర్పాటు

**అన్నప్రసాదాలు:**

- శ్రీ కోదండరామ- స్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ ప్రాంగణంలో, కల్యాణ వేదిక వద్ద అన్నప్రసాద వితరణ జరుగుతోంది.
- కల్యాణాని వీక్షించేందుకు గ్యాలరీలలో వేచి ఉండే భక్తులకు సాయంత్రం నుండి లెమన్ రైస్, చక్కర పొంగలి, బిస్కెట్ ప్యాకెట్, కారాసు అందిస్తాం.
- బ్రహ్మోత్సవాలకు దాదాపు 3 లక్షల తాగునీరు బాటిల్స్, వాటర్ టబ్బుల ద్వారా నీటి సరఫర, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తాం.

**రవాణా**

- ఆర్‌టిసి ద్వారా కడప నుండి ఒంటిమిట్ట వరకు 85 బస్సులతో 425 ట్రిప్పులు, రాజంపేట నుండి ఒంటిమిట్ట వరకు 40 బస్సులతో మొత్తం 625 ట్రిప్పుల ద్వారా భక్తులకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాం.
- ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాల నుండి కల్యాణ వేదిక వరకు 20 బస్సులు ఏర్పాటు చేశాం.

**పుష్పాలంకరణలు:**

- కల్యాణ వేదిక, ఆలయం, పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్ తో పుష్పాలంకరణలు చేసేందుకు చర్యలు తీసుకున్నాం.
- మొదటిసారి ఆలయ ప్రాంగణంలో కళాకృతులుతో సంక్షిప్త రామాయణాన్ని ఏర్పాటు చేశాం.

**సాంస్కృతిక కార్యక్రమాలు:**

- శ్రీ సీతా రాముల కల్యాణంలో గోవిందనామ సరళిలో శ్రీ రామనామ భజనామృతం.
- హెచ్ డిపీపీ - (18), దాస సాహిత్య ప్రాజెక్టు - (4,) అన్నమాచార్య ప్రాజెక్టు- (8) ఆధ్వర్యంలో మొత్తం 30 కళాబృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**వైద్యం:**



- 13 వైద్య శిబిరాలు, 250 మంది పారామెడికల్ సిబ్బంది, 35 మంది వైద్య నిపుణులు, 8 అంబులెన్స్ లు, అగ్నిమాపక సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

**పారిశుద్ధ్యం:**

- కళ్యాణ వేదిక ఆలయ పరిసరాలలో 250 మరుగుదొడ్లు, టిటిడి జిల్లా యంత్రాంగం సమన్వయంతో 3,268 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తారు.

డిప్యూటేషన్ సిబ్బంది - శ్రీవారి సేవకులు:

- 500 మంది టీటీడీ డిప్యూటేషన్ ఉద్యోగులు, 2500 మంది శ్రీవారి సేవకులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందిస్తారు.
-ఈ ఏడాది సీతారాముల కల్యాణోత్సవంలో విధులు నిర్వహించే సిబ్బందికి నాలుగు సార్లు తిరుపతి శ్వేత భవనంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

**ఎస్వీబీసీ**

- శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల వీక్షించేందుకు వీలుగా హెచ్‌డి క్యాలిటీతో ప్రత్యక్ష ప్రసారం అందిస్తాం.

కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాల పంపిణీ, తాత్కాలిక మరుగు దొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, హెల్ప్ డెస్క్ లు, సైన్ బోర్డులు, పారిశుధ్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర విభాగాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, జిల్లా పోలీసు యంత్రాంగం కలిసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తారన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాలలో సిసి కెమరాలు, కంట్రోల్ రూం ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. అంతకుముందు కల్యాణ వేదిక ప్రాంగణాన్ని జిల్లా అధికారులు టిటిడి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో సీఎం ప్రోగ్రాం సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, పలువురు జిల్లా అధికారులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

# ఎల్లప్పుడు మహిళలకు పెద్దపీట వేసేది టిడిపి అధినేత చంద్రబాబు, కూటమి ప్రభుత్వం మాత్రమే




**కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుంతకల్లు ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):**ఎల్లప్పుడు మహిళలకు పెద్దపీట వేసి వారిని ఆర్థికంగా అభివృద్ధి బాటలో నడిపించేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు.ఐఓసీఎల్ -నక్కన దొడ్డి వారి సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యం లో పట్టణంలోని పిడబ్ల్యుఓ కార్యాలయం నందు నిరుద్యో గ మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లు మండల టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి,గుమ్మనూరు శ్రీనివాసులు ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దాయన,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి ఒక్కరు ఇంకొకరుపై ఆధారపడకుండా జీవించాలి అనే లక్ష్యంతో మహిళలకు స్వయం ఉపాధి కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ఇప్పించి,గుర్తింపు సర్టిఫికేట్, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తూ శిక్షణ అనంతరం 10 వేల రూపాయలు విలువగల మిషను ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది.కాబట్టి మహిళలు కచ్చితంగా ఈ శిక్షణకు హాజరై నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించడం అయినది.ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారు. ఇందులో ముఖ్యంగా దీపం టు పథకం కింద ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు,త్వరలోనే తల్లికి వందనం,మహిళలకు రక్షణగా మహాశక్తి ఆప్, ఆనాడు మొట్టమొదటిసారిగా మహిళా సంఘాలను కూడా నారా చంద్రబాబు నాయుడు గారే ప్రారంభించడం జరిగింది



అని గుర్తు చేశారు.అలాగే ఐఓసీఎల్ సంస్థ నక్కన దొడ్డి పంచాయతీ నాలుగు గ్రామాలను దత్తతగా తీసుకొని మరిన్ని నిధులు కేటాయిస్తూ అభివృద్ధి బాటలో నడిపించాలని, ఐఓసీఎల్ లో ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉన్న స్థానికులకే కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, ఐ ఓ సి ఎల్ అధికారులు, న్యాక్ శిక్షణ అధికారులు, జనసేన సమన్వయకర్త వాసగిరి మణికంఠ, టిడిపి అనంతపురం పార్లమెంట్ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, టిడిపి పార్లమెంటు కార్యదర్శి ఆటో ఖాజా,టిడిపి నాయకు లు అంజి,తలారి. మస్తానప్ప, హనుమంతు,పాల మల్లికార్జు న,మధు,ఓ. చంద్రయ్య, సూర్య పోగుల మల్లేష్ మరియు జనసేన నాయకులు బండి శేఖర్,నక్కన దొడ్డి గ్రామ పంచాయితీ ప్రజలు, కూటమిప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ చాలీసా



**తూర్పుగోదావరిజిల్లా,తాళ్లపూడి మండలం,ఏప్రిల్8, ప్రజా జ్యోతి న్యూస్** తాళ్లపూడి గ్రామానికి చెందిన నందిని బేకరీ అధినేత అయిన లకంసాని ప్రసాద్ (చిన్న) నివాసంలో హనుమాన్ చాలీసా మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తన కుమారుడు ఉన్నత విద్య కై ఇతర దేశం వెళ్లే సందర్భంలో హనుమాన్ చాలీసా పూజను కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు సమక్షంలో నిర్వహించారు. స్నేహితులు, బంధువులతో పాటు పలు రాజకీయ నాయకులు ఈ పూజా కార్యక్రమానికి హాజరయ్యి తీర్థ ప్రసాదాలు తీసుకుని అజయ్ బాబుని ఆశీర్వదించి తాళ్లపూడి కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని ఆశీస్సులు అందించారు

## తొలగించిన కార్మికుల్ని తిరిగి విధుల్లోకి తీసుకున్న సిమ్స్ యాజమాన్యం.



**ఏప్రిల్ 8,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** ఈరోజు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సమక్షంలో జరిగిన స్విమ్స్ యాజమాన్యం , స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్,(సిఐటియు అనుబంధం) మరియు శ్రీ లక్ష్మీ శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ల మధ్య జరిగిన జాయింట్ మీటింగ్ నందు సిమ్స్ ఆసుపత్రిలో చాలాకాలంగా పనిచేస్తున్న ఆరుగురు కార్మికులను చట్టవిరుద్ధంగా అక్రమంగా నోటి మాటతో పని నుండి తొలగించ బడిన 6 మంది కార్మికులను బే షరతుగా తిరిగి ఉద్యోగంలో చేర్చుకునేటట్లు ఒప్పందం కుదిరినది. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసు నందు తమకు న్యాయం జరిగినందున డిప్యూటీ కమిషనర్ ఓంకార్ రావు , స్విమ్స్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రాము లక్ష్మీ శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రవికుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చర్చల్లో పాల్గొని ఫలితాలను సుగమం చేసిన తిరుపతి జిల్లా సిఐటియు అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం కార్యదర్శి పి మునిరాజా స్విమ్స్ నాయకులు సూరి, రవి, మారి ముత్తు లకు ధన్యవాదములు తెలియజేశారు.

## పాలకొల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన జాతీయ స్థాయి శిక్షణ శిబిరం.




**పాలకొల్లు. ఏప్రియల్ 8. ప్రజాజ్యోతి.(కొట్టి రామం)** పాలకొల్లులోని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలనందు మంగళవారం రసాయన శాస్త్రం మరియు ఆధ్వర్యంలో మేధోసంపత్తి హక్కులపై అంతర్జాతీయ స్థాయి శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరువీధుల రాజరాజేశ్వరి శిక్షణా శిబిరాన్ని ప్రారంబించి మాట్లాడారు. మేధోసంపత్తి హక్కులపై ఏర్పాటు చేసిన ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్న ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్స్ మరియు విద్యార్థినీ విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కలుగజేస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు . కళాశాల విద్య సంయుక్త సంచాలకులు డా. సిహెచ్. కృష్ణ మాట్లాడుతూ ఇటువంటి శిక్షణా శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ శిబిరానికి రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ టి .పవన్ కుమార్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, కెమిస్ట్రీ అండ్ ఐ పి ఆర్, సి ఎస్ ఐ ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్ టెక్నాలజీ, (భువనేశ్వర్ ) వ్యవహారించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మేధో సంపత్తి హక్కులతో పరిశోధనలు చేసే వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని, పూర్తి స్థాయి హక్కులు పొందిన తర్వాతనే వాటిని ప్రకటించాలని, అప్పుడు ప్రచురణలు, ప్రయోగాలకు పూర్తిస్థాయిలో విలువ ఉంటుందన్నారు. మరొక రిసోర్స్ పర్సన్ జి. సాయి వైభవ్ మాట్లాడుతూ ఆవిష్కరణలకు పరిరక్షణ, హక్కులు కలిగి ఉండాలంటే తప్పకుండా మేధో సంపత్తి హక్కులు ఉండాలని, రీసెర్చ్ విద్యార్థులు అధ్యాపకులు వీటిపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. వి. యామిని మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో, అందరికీ మెరుగైన భవిష్యత్తును సృష్టించడంలో ఐ పి కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. వర్కషాప్ ఆర్గనైజింగ్ మెంబర్ ఎ. వంశీ మానవ జీవితం మెరుగుపరచడంలో మేధో సంపత్తి హక్కుల చట్టం ప్రాముఖ్యత ఎంతో ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ మేధో హక్కుల చట్టం గురించి తెలుసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ టి. కృష్ణ కోఆర్డినేటర్ శ్రీ కె. భద్రాచలం, సెక్రటరీ డా. బి. వి. రాఘవయ్య, పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు డా. యస్. వి. రంగారావు, శ్రీ కె. రామలింగేశ్వర రావు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ రాజీవ్ కృష్ణ



**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలంఏప్రిల్8, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గ తెలుగు దేశం యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారులు ఎస్. రాజీవ్ కృష్ణ మంగళవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులపై చర్చించారు. యువ నాయకుడు లోకేష్ బాబు ఆధ్వర్యంలో పార్టీని మరింత పటిష్టంగా ప్రజలకు చేరువయ్యే విధంగా కృషి చేస్తానని రాజీవ్ తెలిపారు

# స్మశాన వాటికలో కరువైన వసతులు

- నీటి సౌకర్యం లేక దహన సంస్కారాలకు ఇక్కట్లు
- స్మశాన వాటిక వద్ద రోడ్లపై చేరుతున్న వర్షపు నీరు
- స్వర్గధామం పై కబ్జాకు పాల్పడుతున్న కబ్జాదారులు
- అవేదన వ్యక్తం చేస్తున్న ఎరుకల కాలనీ వాసులు
- బోర్ వెల్ , రోడ్డు ఎత్తు, రక్షణ గోడ ఏర్పాటు చేయాలని వినతులు





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** జనులు జన్మించే జన్మభూమిపై కర్మ గాలక పరలోక ప్రాప్తి అయిన మృతులను స్వర్గ ధామంలో దహనం చేసే సమయంలో పొందూరు మేజర్ పంచాయతీ పరిధిలో గల ఎరుకల ( ఎస్టీ ) కాలనీ వాసులకు ఇక్కట్లు తప్పడం లేదు. దహన సంస్కారాలు చేసే సమయంలో సరైన మౌలిక వసతులు లేక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్మశాన వాటికకు భూమి కేటాయించినప్పటికి దానిపై కబ్జాదారుల కన్ను పడింది. స్మశాన వాటిక మూడు వైపులా నుండి చుట్టు ప్రక్కల ఉన్న కబ్జాదారులు ఆక్రమణకు పాల్పడుతున్నారు. గ్రామంలో 50 సంవత్సరాలకు పైబడి కాలనీ వాసులు నివసిస్తున్న, ఇప్పటివరకు స్మశాన వాటికకు సంబంధించి సర్వే నెంబర్ కానీ , దాని విస్తీర్ణం గురించి గానీ తమకు తెలియదు అని కాలనీ వాసులు చెబుతున్నారు. వర్షాకాలం వస్తే చాలు నీరు చేరడంతో దహన సంస్కారాలకు ఇబ్బందిగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలంలో నీటి కొరత తో తలకొరివి పెట్టేందుకు కూడా నీటి కొరకు వెతకవల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అధికారులు తమ సమస్యలను పరిగణలోకి తీసుకుని స్మశాన వాటికకు సంబంధించిన సర్వే నెంబర్, దాని విస్తీర్ణం తో ఉన్న ధ్రువపత్రాన్ని అందించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. నీటి సమస్య కొరకు స్మశాన వాటిక పరిధిలో బోర్వెల్ ,వర్షా కాలంలో రోడ్డు మీద నీరు నిల్వ ఉండకుండా రోడ్డు ను సమభాగంలో ఎత్తు చేయించాలని కోరారు. వీటితో పాటు స్మశాన వాటికకు మూడు వైపులా రక్షణ గోడకు ఎస్టీ నిధులు లేక ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ నిధులతో కానీ పనులను ముమ్మరంగా చేపట్టి తమ సమస్యలకు పరిష్కారం కల్పించాలని కోరుతున్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ.





**ఏప్రిల్ 8,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతిలో స్థానికంగా ఉన్న లక్ష్మీపురం కూడలి వద్ద బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి ప్రారంభించారు లక్ష్మీపురం కూడలి వద్ద బిజెపి జెండాను జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో అత్యధిక సభ్యులను అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించి అత్యధిక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ పట్ల ఆకృతులైన అనేకమంది బిజెపిలో చేరుతుందని ఇదే అదనుగా పార్టీని విస్తరించేటువంటి క్రమంలో భాగంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు అందరికీ అందేలా ప్రతి కార్యకర్త పని చేయాలని క్రియాశీలకంగా వ్యవహరించి రానున్నటువంటి స్థానిక ఎన్నికలలో పోటీ చేసి అత్యధిక స్థానాలు గెలుపొందాలని పిలుపునిచ్చారు. అంతకుముందు భారతీయ జనతా పార్టీ పట్ల ఆకర్షితులైన యువకులు 50 మంది జీవన్ కిషోర్ నేతృత్వంలో బిజెపిలో చేరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దస్తగిరి రెడ్డి దీపక్ యాదవ్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్ అశోక్ భవాని ప్రసాద్ రూపేష్ పృధ్వి తదితరులు పాల్గొన్నారు

## అక్రమ బియ్యం పట్టివేత



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** నమస్తే.ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా ఈ దినం అనగా 08-04-2025వ తేదీ ఉదయం ఐదున్నర గంటల సమయంలో వచ్చిన ఒక విశ్వసనీయమైన సమాచారం మేరకు, పామిడి మండలం నీలూరు మరియు తంబాలపల్లి మధ్యలో గల పాత గంగమ్మ గుడి దగ్గర ప్రజా పంపిణీకి సంబంధించిన ప్రభుత్వ బియ్యం అక్రమంగా నిల్వ చేసి ఉన్నారని సమాచారం అందినది. ఈ మేరకు అనంతపురం కు చెందిన ప్రాంతీయ నిఘా అమలు అధికారులు మరియూ పామిడి రెవెన్యూ సిబ్బంది లతో కలసి సంయుక్తంగా తనిఖీ చేపట్టగా చేసి అక్కడ ఒక వ్యక్తి అక్రమంగా నిల్వవుంచిన 35 క్వింటాళ్ళ బియ్యం 65 ప్లాస్టిక్ సంచులలో నిల్వవుంచిన బియ్యాన్ని స్వాధీనం చేసుకొని 1955 మేరకు 6 కేసు నమోదు చేయబడినది.ఈ అక్రమానికి పాల్పడ్డ వ్యక్తి సిద్ధపు కదిరి నరసింహ తండ్రి సిద్ధపు వన్నూరప్ప కరిడికొండ గుత్తి మండలంకు చెందినవాడు.ఈతనిపై తగుచర్య కొరకు పామిడి పోలీస్ స్టేషన్ కస్టడీకి అప్పగించడమైనది.మరియూ సీజ్ చేసిన బియ్యమును గుంతకల్ స్టాక్ పాయింట్ కు సేఫ్ కస్టడీ కొరకు తరలించడమైనది.

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన బాపట్ల జిల్లా కానిస్టేబుల్






**అభినందించిన ఎస్పీ...**

**బాపట్ల జిల్లా ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పోలీస్ సిబ్బంది క్రీడలలో సత్తాచాటాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా చందోలు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నాగ బ్రహ్మారెడ్డిని జిల్లా ఎస్పీ అభినందించారు. స్విమ్మింగ్ లో సాధించిన మెడల్స్ తో సత్కారించి ప్రశంసా పత్రాలు అందజేశారు. బ్రహ్మారెడ్డి 2025 ఫిబ్రవరి 2న విజయవాడలో జరిగిన 25వ కృష్ణా రివర్ క్రాసింగ్ స్విమ్మింగ్ పోటీలలో సత్తా చాటాడు. దుర్గా ఘాట్ నుండి ఈదుకుంటూ 1.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాలలో పూర్తిచేసి విజేతగా నిలిచాడు. 2025 మార్చి 24 నుండి 28 వ తేదీలలో గుజరాత్ రాష్ట్రంలోని గాంధీ నగర్ లో జరిగిన 72వ ఆల్ ఇండియా పోలీస్ ఆక్వాటిక్స్ క్లస్టర్ ఛాంపియన్షిప్ 2024-2025 పోటీలలో పాల్గొని సత్తా చాటినాడు. ఇతడు గతంలో కూడా స్విమ్మింగ్ పోటీలలో 4 మెడల్స్ సాధించాడు. చందోలు కానిస్టేబుల్ స్విమ్మింగ్ పోటీలలో సత్తాచాటి మెడల్స్ గెలిచి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయడం అభినందనీయమని ఎస్పీ తెలిపారు. గతంలో కూడా 4 మెడల్స్ గెలుపొందినాడన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, గుజరాత్ లోని గాంధీ నగర్ లో జరిగిన స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని విజేతగా నిలవడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరెన్నో క్రీడా పోటీలలో పాల్గొని సత్తా చాటాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు సిబ్బంది బ్రహ్మారెడ్డి స్ఫూర్తిగా తీసుకొని క్రీడలలో పాల్గొని ప్రతిభ కనబరచాలన్నారు. క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచే పోలీస్ అధికారులను సిబ్బందిని ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు.

# కోకో పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి రైతులు ఆవేదన.

- మద్దతు ధర 900 రూపాయలు కొనుగోలు చేయాలి.

ఈదురు గాలులకు నష్టపోయిన రైతులు ఆదుకోవాలి.

ఏపీ రైతు సంఘం డిమాండ్.



**( ప్రజాజ్యోతి న్యూస్ )జీలుగుమిల్లి** ఏజెన్సీ ప్రాంతంలోని కోకో రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుకుల సంఘం జీలుగుమిల్లి మండల నాయకులు డిమాండ్ చేశారు.కోకో గింజలు కొనుగోలుకంపెనీలు కుమ్మక్కై కొనుగోలు నిలిపివేయడం వల్ల, రైతులు ఆరపోసుకున్న కల్లాలు లోని కోకో గింజలు తడిసిన, కళ్ళలులోని పంటలను ఆంధ్రప్రదేశ్ రైతు సంగం జీలుగుమిల్లి మండలం అధ్యక్ష, కార్యదర్సులు దాసరి జానకిరామ్ రెడ్డి , సిరి బత్తుల సీతారామయ్యలు దర్భ గూడెం గ్రామంలోని పలు ఉద్యానవని తోటలను పరిశీలన చేశారు. అనంతరం మండల కార్యదర్శి సిరి బత్తుల సీతారామయ్య మాట్లాడు తూ వెంటనే ప్రభుత్వం కోకో కేజీ 1 కి 900 రూపాయలు మద్దతు ధర కల్పి చి, రైతు లు కు మద్దతు ధర కల్పించి ఆదుకోవాలి అన్నారు. కౌలుకు తీసుకున్న రైతులు కూడా పూర్తిస్థాయిలో నష్టపోతున్నారని, వారి బాధ వర్ణాతీతం అని, కనీస గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ములుగుగే నక్క పైన తాటి పండు పడినట్లు అకాలవర్షాలు కు మండలం లోమామిడి, వర్జినియా జీడికి, అరిటి కి ఈదురుగాలులు వల రైతులు నష్టం వాటిల్లిందన్నారు. పంట నష్టాలను ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సర్వే చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. తక్షణమే రైతులను ఆదుకోవడానికి కార్యచరణ ప్రకటించి, రైతులకు మద్దతు ధర ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అకాల వర్షంతో తడిచిపోయిన కోకో గింజల కల్లాలను వారు పరిశీలన చేశారు. మద్దతు ధర పైన, పంట నష్టాలు పైన, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను ఆదుకోవడం కోసం, పంట నష్టాలు పైన అధైర్య పడకుండగా రైతులను చైతన్య పరుస్తున్నట్లు చెప్పారు.

# నిరుపేద కుటుంబం పై పగబట్టిన విధి







- రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం
- చేపల వేటకు వెళ్ళి వ్యక్తి గల్లంతు
- చెరువులో శవమై తేలి కనిపించిన మత్స్యకారుడు
- గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** నిరుపేద కుటుంబం పై విధి పగబట్టింది.రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబంలో కుటుంబ పెద్దని దూరం చేసి ఆ కుటుంబానికి విషాదం మిగిలించింది. చేపల వేటకు ఓ వ్యక్తి ఘల్లంతైన ఘటన ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గేదెలవానిపేట గ్రామం నుండి కశ్మీవలస గ్రామానికి వెళ్ళే రహదారి ప్రక్కన ఉన్న కసింవలస చెరువు వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సోమవారం రాత్రి సమయంలో చేపల వేట కొరకు ముగ్గురు మత్స్యకారులు వేరు వేరు గా వెళ్లారు. వేట ముగించుకుని ఎవరి ఇంటికి వారు వెళ్ళగా గయా బాల (45 ) అనే మత్స్యకారుడు తెల్లవారిన కూడా ఇంటికి చేరలేదు.దీంతో ఆకుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.వెంటనే ఈ విషయాన్ని తనతో పాటు వెళ్లిన తోటి మత్స్యకారులకు తెలిపారు. దీంతో ఆ తోటి మత్స్యకారుడు చెరువు దగ్గరకి వెళ్ళి చూడగా గయా బాల శవమై చెరువులో తేలి కనిపించాడు. దీంతో ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు , మత్స్య సంఘ నాయకులకు తెలియజేశారు. తక్షణమే స్థానిక రెవెన్యూ ఆఫీసర్ ఆదేశాల మేరకు శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ లో విఆర్వో పిర్యాదు చేశారు. దీంతో రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. మృతుని భార్య పద్మ , వీరికి ఇద్దరు కుమార్తెలు . కుటుంబ పెద్దను కోల్పోవడం తో ఈ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈయన ఆమదాలవలస 10 వ వార్డు మేట ్కివలస మండల వీధికి చెందిన శ్రీ కృష్ణ తులసి స్వదేశీయ మత్స్య పరిశ్రమ సహకార సంఘ సభ్యులుగా ఉన్నారు.

## హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పర్యవేక్షించిన రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్




**గుంతకల్లు ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):**గుంతకల్లు మండలంలోని కసాపురం గ్రామం వద్ద చేపడుతున్న హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను మంగళవారం రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయు డు,గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. హంద్రీనీవా కాలువ పూర్తి లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోంది.గత అయిదేళ్లలో ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదు జగన్ రెడ్డి..ఇప్పుడు నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని నిమ్మల రామనాయు డు అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రతి రూపాయి ప్రజల కోసం ఖర్చు చేస్తోంద ని, క్షేత్ర స్థాయిలో పనులు పరిశీలించి గడువు లోపల పూర్తి చేస్తామని నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి,గుంతకల్లు టిడిపి పట్టణ అధ్యక్షులు బండారు. ఆనంద్, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి మరియు మున్సిపల్ స్టాండింగ్ కమిటీ నెంబర్ బివిస్ కృష్ణారెడ్డి, యుగంధర్ మరియు ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# వినియోగదారులకు షాక్... దేశవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెంపు.





## సామాన్య ప్రజలు గుండెలు బేజార్.

**(ప్రజాజ్యోతి న్యూస్) జీలుగుమిల్లి** ఏజెన్సీ ప్రాంతంలో అంతంత మాత్రమే ఉన్న కుటుంబాల పరిస్థితి దయానియంగా మారే ప్రమాదం ఉందని ఏజెన్సీ ప్రాంతపు వాసులు వాపోతున్నారు. కట్టెల పొయ్యిలు, ఊదురు గొట్టాలు, బొగ్గులు పోయులకు పని కల్పించే పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పోలిస్తే ఏజెన్సీ ప్రాంతాలలో గ్యాస్ వాడుకున్న తక్కువగానే ఉన్నప్పటికీ గ్యాస్ ధరల పెంపు, మరో పక్కన పెట్రోల్ ఉత్పత్తులు పెంపుపై సామాన్యులకు నడ్డి విరిగి పరిస్థితి నెలకొంది. కనివిని ఎరుగని రీతిలో ఇంత భారీ స్థాయిలో పెంచిన దాఖలు లేపట్టు లేవని పలువురు వృద్ధులు వాపోతున్నారు. మూలను పడ్డ సైకిల్ కు రిపేర్లు చేయించుకునే పరిస్థితి నెలకొందని ఈ రేట్లు చూసిన సామాన్యులు గగోలు పెడుతున్నారు. ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరు వారి సామర్థ్యాన్ని బట్టి ఏదోకు వాహనం కొనుగోలు చేస్తూ చిన్న చిన్న పనులు వ్యాపారాలు చేసుకుంటున్నారు. అమౌంట్ ఇంకా పెరిగిన పెట్రోల్కు మాటారుసైకిల్ ని పక్కన పెట్టే పరిస్థితి నెలకొందని పలురు వాహనదారులు గుగోలు పెడుతున్నారు. ఇదివరకు రేట్లు పెరిగిన ఆరోజు అవసరాన్ని బట్టి తెలుసుకుని వేరే తప్ప ఇప్పటిదాకా యూట్యూబ్ చానల్స్ వార్తా చానల్స్, ఫేస్బుక్కులు, ట్విట్టర్లు వంటివి అతి సామాన్యుల వద్దకు చేరాయి. దీంతో ఎప్పటి పరిస్థితి అప్పుడు తెలుసుకుంటూ కాలానుగుణంగా దేజీవనాలు సాగిస్తున్నారు . ఈ నేపథ్యంలో ఈ రాత్రి నుండి రేట్లు పెరిగితే అనడంతో ఒక్కసారిగా గుండెలు గుబెల్మంటున్నాయ్ అని వాపోతున్నారు. ఎల్పీజీ సిలిండర్పై రూ.50 పెంపు ఉజ్వల పథకం సిలిండర్లపైనా రూ.50 పెంపు పెరిగిన ధరలు రేపటి నుంచి అమలు. దేశ వ్యాప్తంగా పెట్రోల్ ధరలు పెంపుఎ దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం పెంచింది. దీంతో లీటర్ పెట్రోల్, డీజిల్ పై రూ.2 చొప్పున ధరలు పెరిగాయి.

# అనాధ పిల్లల పట్ల ఆదరణతో ఉండాలి..

**వారి పట్ల నిర్లక్ష్యం తగదు..**

**జిల్లా కలెక్టర్ వెంకట మురళి..**



**బాపట్ల, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** అనాధ శిశువులను నా పిల్లలను చూసుకున్నట్లే చూసుకుంటాను, వారి బాగోగులు స్వయంగా పర్యవేక్షిస్తానని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల పట్టణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే శిశు గృహ, బాలసదన్ లను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నలుగురు శిశువులే ఉండగా దస్త్రాలలో తొమ్మిది మంది అనాధ శిశువులు ఉండడం ఏమిటని ప్రశ్నించారు. ఏడాది లోపు వయసు ఉన్న నలుగురు శిశువులనే ఇక్కడే ఉంచామని, మిగిలిన చిన్నారులు అంగన్ వాడి కేంద్రంలో ఉన్నారని సంబంధిత అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనాధ శిశువులకు అందిస్తున్న పోషణ, వారి సంరక్షణ చర్యలు, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. సంబంధిత దస్త్రాలను ఆయన పరిశీలించారు. శిశు గృహ మేనేజర్, మరొక సిబ్బంది విధులకు ఆలస్యంగా రావడంపై చార్జిమెమో జారీ చేయాలని ఆదేశించారు. ఏడాది బాలిక బలహీనంగా ఉండడంపై సిబ్బందిని ప్రశ్నించారు. కొద్దిరోజులుగా ఆ బాలిక ఏమి తింటున్నా వాంతులు అవుతున్నాయని, దీంతో బలహీన పడిందని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తక్షణమే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారితో కలెక్టర్ ఫోన్ లో మాట్లాడారు. ఆ చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఏరియా వైద్యశాలలోని చిన్నపిల్లల వైద్యులు ప్రతిరోజు శిశు గృహాన్ని తప్పనిసరిగా సందర్శించాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రంలోగా ఒక సమయాన్ని కేటాయించుకుని వైద్య పరీక్షలు చేసి వెళ్లాలని ఆదేశించారు. ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అనాధ శిశువులు ఆశ్రయం పొందుతున్న శిశు గృహంలో సిసి కెమెరాలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ పనిచేసే సిబ్బందిలో ఒక ఆయా విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. అనాధ పిల్లలను ఆమె కొడుతున్నట్లు సమాచారం వచ్చిందని, అలా చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తక్షణమే సీసీ కెమెరాలు బిగించండి, వాటిని కలెక్టర్, ఎస్పీ, ఐ సి డి ఎస్ పి డి, డిఎం అండ్ హెచ్ ఓ ఫోన్ లకు అనుసంధానించాలన్నారు. వారిని నా పిల్లల్లా చూసుకుంటాను. సీసీ కెమెరాలలో నిరంతరంపర్యవేక్షిస్తానన్నారు. వారి మీద ఈగ వాలినా ఒప్పుకునేది లేదు. వారిని కొట్టినా,తిట్టినా,నా పిల్లలను కొట్టినట్లుగానే భావిస్తాను, తక్షణమే వారిపై చర్యలు తీసుకుంటామని మందలించారు. అనాధ పిల్లలపట్ల నిర్లప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. మీకిస్తున్న వేతనాలకు న్యాయబద్ధంగా చిత్తశుద్ధితో పనిచేయాలని, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. అనంతరం బాలసదన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న అనాధ బాలికలు, పాక్షిక అనాధ బాలికల వివరాలపై ఆరా తీశారు. బాలికలంతా సమీపంలోని పాఠశాలకు వెళ్లడంతో వసతులు, సౌకర్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. బంకర్ కాట్స్, బెడ్లు, తాగునీటి వసతి, మరుగుదొడ్లు సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాల సదన్ లోని గదులన్నిటిని కలెక్టర్ పరిశీలించారు. బాలికలను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన సూచనలు చేశారు. కలెక్టర్ వెంట మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి డి.రాధా మాధవి, డి సి పి ఓ పురుషోత్తం, తదితరులు ఉన్నారు.

# సఖివన్ స్టాఫ్ సెంటర్లో బాధిత మహిళల్లో ఆత్మస్థైర్యం నింపాలి

**జిల్లా కలెక్టర్ వెంకట మురళి..**

**సఖివన్ స్టాప్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్..**





**బాపట్ల, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** సఖి వన్ స్టాప్ సెంటర్ లో ఆశ్రయం పొందుతున్న బాధిత మహిళల్లో ఆత్మస్థైర్యం నింపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గృహ హింస నుంచి రక్షణ కోరి వచ్చే బాధిత మహిళలకు సఖి వన్ స్టాప్ సెంటర్ రక్షణ కవచంలా ఉండాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఏర్పాటైన సఖి వన్ స్టాప్ సెంటర్ మహిళలకు ఎంతో ఉపయుక్తం అన్నారు. సమాజంలో వివిధ రకాలుగా గృహ హింసకు మహిళలు గురవుతున్నారని చెప్పారు. మహిళల హక్కులకు భంగం కలిగించే పరిస్థితి, లైంగిక అవేధింపులు, తదితరమైన ప్రమాదంలో అన్న మహిళలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం సఖి వన్ స్టాప్ సెంటర్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ఏర్పాటు చేశాయన్నారు. జిల్లాలో ఎక్కడనుండైనా ఎలాంటి ప్రమాదకరమైన పరిస్థితుల్లోనైనా మహిళలు ఉన్నట్లు సమాచారం వస్తే తక్షణమే సఖి వన్ స్టాప్ సెంటర్ తమ కార్యకలాపాలను ప్రారంభించాలన్నారు. రాజకీయ ఒత్తిడిలు, ప్రలోభాలకు ఎట్టి పరిస్థితులలో గురికాకూడదన్నారు. అత్యవసరంగా బాధిత మహిళలు ఈ కేంద్రానికి వస్తే ఐదు రోజులపాటు ఆశ్రయం కల్పించే అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రస్తుతం కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న ఓ బాధిత మహిళతో కలెక్టర్ మాట్లాడారు. న్యాయ సలహాలు, సేవలు, వసతి సౌకర్యాలు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఇక్కడ 14 పోస్టులలో 11 మాత్రమే భర్తీ కాగా, ఒక్కొక్కరిని పిలిచి, వారి విధుల నిర్వహణలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు. ఈ కేంద్రానికి పురుషులను ఎట్టి పరిస్థితులలో అనుమతించరాదని ఎవరూ ఇక్కడకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సిబ్బంది చిత్తశుద్ధితో పని చేస్తే బాధిత మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి డి రాధ మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, తదితరులు ఉన్నారు.

## పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి.సిపిఎం




**పోడూరు / ఆచంట.ఏప్రిల్ 8,ప్రజాజ్యోతి న్యూస్.**కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ పెట్రోల్, డీజిల్ ధరలను తెలుసుకోవాలి పెంచుతూ చేసిన నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను పెంచడానికి నిర్వహిస్తూ మంగళవారం సాయంత్రం శుక్రవారం మార్కెట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బీజీపీ ప్రభుత్వం అన్నింట ధరలను పెంచి ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తుందని విమర్శించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గిన దీనికి అనుగుణంగా పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించి ప్రజలపై భారాలను తగ్గించవలసిన కేంద్ర ప్రభుత్వం సామాన్య పేద ప్రజలపై ఈ రకమైన భారల వెయ్యడం దారుణమని మండిపడ్డారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎక్సైజ్ సుంకం రద్దు చేయాలని భారీగా పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి ఎస్ వి ఎన్ శర్మ, కుసుమే జయరాజు, మండల కమిటీ సభ్యులు తలుపూరి బుల్లబ్బాయి, సీనియర్ నాయకులు తోటపల్లి సత్యనారాయణ, బండి రంగారావు, ఉన్నమట్ల పద్మారావు, రొక్కాల దేవదానం, బాలల సంఘం నాయకులు శ్రీపాద ప్రజ్వల, శ్రీ పాద ప్రభవ, తలుపురి దమయంతి, మానుకొండ రాణి, మానుకొండ ఏసమ్మ, ఆచంట మసేనమ్మ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో గుంతకల్లు నియోజకవర్గం నీటి సమస్యలపై కలిసి చర్చించి వినతి పత్రాన్ని అందించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుంతకల్లు ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** మంగళవారం గుంతకల్లు కు వచ్చిన నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, నిమ్మల రామనాయుడుని కలిసి గుంతకల్లు నియోజకవర్గం నీటి సమస్యలపై కలిసి చర్చించి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ వజ్రకరూరు మండలం రాగులపాడు వద్ద 174 కిలోమీటర్ల వద్ద హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ నుండి 12 చెరువులకు నీరు వచ్చేందుకు లింకు కాలువ తవ్వి భూసేకరణ చేయుట,401 హెచ్ఎంఎస్ ద్వారా వైటీచెరువు నుండి గుత్తి చెరువుకు లింకు కాలువ రెండు కోట్లతో ద్రవి అధికారికంగా గుర్తించి చెరువుకు నీరు కేటాయించా లని,హెచ్ ఎన్ ఎస్ ఎస్ నుండి గుత్తి సబ్ బ్రాంచ్ కెనాల్ జిఎస్టిసి కు రెండు వందల క్యూసెక్కుల నీటిని కేటాయించవలసిందిగా గుంతకల్లు నియోజకవర్గంలో ఉన్న గుత్తి,పామిడి, గుంతకల్లు లోనే చెరువులకు ఆర్ఆర్ఆర్ రిపేరునా పునర్నిర్మాణంలో భాగంగా 18 కోట్ల నిధులను మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది.హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ గుంతకల్లు పట్టణ సమీపంలో వెళుతున్నందున గుంతకల్లు మున్సిపాలిటీ పెద్ద నగరము మరియు నీటి సమస్య ఉన్నందుకు కాలువ నుండి గుంతకల్లు మున్సిపా లిటీకి నీరు కేటాయించాలని, మిడ్నర్ ఎడమ కాలువ నుండి జి కొట్టల చెరువుకు నీళ్లు అందించేందుకు,పామిడి మండలంలోని జి.కొట్టాల గ్రామ సమీపంలో తూము ఏర్పాటు చేసే చెరువుకు నీటి నింపవలసిందిగా కోరడమైన ది.హెచ్ ఎం ఎస్ నుండి వైటి చెరువు నుండి రెండు కోట్ల తో లింకు కాలువ ఏర్పాటు చేసి గుత్తి చెరువుకు అధికారికంగా కేటాయించాలన్నారు. అనంతరం కసాపురం గ్రామం హంద్రీనీవా కాలువ పనులను పర్యవేక్షణలో మంత్రితోపాటు ఎమ్మెల్యే హంద్రీనీవా పనులను పరిశీలించి కేటాయించిన సమయంలోనే పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్,డాక్టర్ పత్తి హిమబిందు బిఎస్ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్,తలారి మస్తానప్ప, కౌన్సిలర్లు ఇన్చార్జిలు కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ...




**బాపట్ల జిల్లా ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న 2009 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్274 బిల్లా రమేష్ వ్యక్తిగత కారణాలతో వేటపాలెం మండలం, పంచాయతీ పరిధిలో ప్రసాద్ పేటలోని తన స్వగృహం నందు సోమవారం ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి మృతి పట్ల జిల్లా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశాడు. పార్ధివ దేహానికి పోలీస్ లాంచనాలతో అంత్యక్రమియాలు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు ల సారధ్యంలో రమేష్ పార్ధివ దేహానికి పోలీస్ లాంచనాలతో స్థానిక స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. తోటి ఉద్యోగస్తులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు తీవ్ర శోకసంద్రంతో అంతిమయాత్రలో పాల్గొన్నారు. మట్టి ఖర్చుల నిమిత్తం కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు రూ.25,000/- నగదు పోలీసు అధికారులు అందజేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసినారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ బరోసా ఇచ్చారు మరణం అనేది సమస్యకు పరిష్కారం కాదన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక సమస్య ఉంటుందన్నారు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గం ఖచ్చితంగా ఉంటుందని సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ సమాలోచన నిర్ణయాలతో ఆ సమస్యలను పరిష్కరించు కోవాలని సూచించారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని వారిపై ఆధారపడి జీవిస్తున్న వారికి అండగా భరోసాగా నిలవాలన్నారు. తొందరపాటు నిర్ణయాలతో బలవన్మరణానికి పాల్పడవద్దని తెలిపారు.

# కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం






- కల్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చిన భక్తజనం
- నూతన వస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్న బస్వా లక్ష్మణ్ ,రేవతి దంపతులు

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో రాంభజన వీధిలో ఉన్న శ్రీ రామ మందిరంలో శ్రీరామ మందిర సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు రాములవారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. పురోహితులు కూనపులి సూర్యనారాయణ కూన పులి వినయ్ వేద మంత్రోర్చనల మధ్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం లో భాగంగా ముందుగా స్వామి అమ్మవారిని కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. అనంతరం స్వామివారిని అమ్మవారిని ప్రత్యేక పూలతో అందంగా అలంకరించారు. శుభ ముహూర్త సమయాన మంగళ వాయిద్యాలు మేళ తాళాల నడుమ వేద మంత్రాలతో అర్చకులు జీలకర్ర బెల్లం కార్యక్రమాన్ని పూర్తి చేశారు. విశాఖపట్నం కు చెందిన బస్వా లక్ష్మణ్,రేవతి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.కల్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను, తలంబ్రాలను భక్తులకు అందజేశారు. శ్రీరామ మందిర సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మందుల మోహన్ రావు అధ్యక్షులు కోరుకొండ రాజశేఖర్ ఉపాధ్యక్షులు బండారు గణేష్ కోరుకొండ జోగారావు ప్రధాన కార్యదర్శి వడగా రామారావు ఉప కార్యదర్శి బొల్లా త్రినాథ రావు పేకల శ్రీనివాస రావు ,కోశాధికారి అల్లం శెట్టి కైలాస రావు మాడుగుల కృష్ణారావు సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

## కోదండ రామాలయంలో వైభవంగా రాములోరి కళ్యాణం


- కల్యాణాన్ని వీక్షించి పులకరించిపోయిన భక్తులు

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** అతి పురాతన ప్రసిద్ధ దేవాలయం శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో జగదాభి రాముడు శ్రీరాముని కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ ఆవరణంలో వెలసియున్న ఈ ఆలయంలో ప్రతీ ఏటా శ్రీరామ నవమి వేడుకలను కన్నుల పండువగా నిర్వహిస్తుంటారు. అదే రీతిలో ఈ ఏడాది పురోహితులు పొందూరు జగన్నాథ ఆచార్యులు మురళీ కృష్ణ ఆచార్యులు ,గోపాల కృష్ణ , ప్రదీప్ కుమార్ , శ్రీనివాస్ శర్మ వేద మంత్రోర్చనల మధ్య శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా కళ్యాణ మండపాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం స్వామి ,అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. ఆచంటి రమేష్ దంపతులు , బరాటం స్వామి బాబు సావిత్రి దంపతుల కుమారుడు సూర్యం జ్యోతిర్మయి దంపతులు కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు.అనంతరం పండితులు శాస్త్రోక్తంగా వివాహ తంతును జరిపించారు. వేద పండితుల మంత్రాలు మంగళ వాయిద్యాలు భక్తుల శ్రీరామ నామ స్మరణ ల మధ్య శ్రీ సీతారాముల కల్యాణం వైభోపవేతంగా జరిగింది.ముందుగా నిర్ణయించిన శుభ ముహూర్తానికి రామయ్య చేయి తాకించి మంగళ సూత్రాన్ని సీతమ్మ మెడలో అలంకరింప చేశారు. అనంతరం తలంబ్రాలు తంతును జరిపించారు. ఈ కల్యాణాన్ని కనులాగా వీక్షించేందుకు భక్తులు తరలివచ్చారు. స్వామి వారి కళ్యాణాన్ని కనులారా వీక్షించి పులకరించిపోయారు.

## కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కట్టుబడి ఉంది..

**ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టిన పి4 విధానం అమలుతో పేదల జీవన ప్రమాణాల మెరుగు..**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్.**



**ఏప్రిల్ 8,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** కూటమి ప్రభుత్వం పేదలకు అండగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కట్టుబడి ఉందని, పీజీఆర్ఎస్, రెవెన్యూ సదస్సులు తదితర మార్గాల ద్వారా అందిన రెవెన్యూ, భూ సంబంధ ఇతర సమస్యల అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యతగా అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జెసి శుభం బన్సల్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య పలువురు ఎంఎల్ఏ లు చంద్రగిరి పులివర్తి నాని, సూళ్లూరుపేట నెలవల విజయ శ్రీ, శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్ రెడ్డి తదితరులతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించి పలు వాటిపై అధికారులకు ఆదేశాలు ఇచ్చి అక్కడికక్కడే పరిష్కరించి, మిగిలినవి గడువు లోపు తప్పక పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులతో జిల్లా అభివృద్ధిపై, వేసవిలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు తీసుకుంటున్న చర్యలపై, పలు అభివృద్ధి సంక్షేమ అంశాలపై సమీక్షించారు. తిరుపతి లో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు, గ్రీవెన్స్ పైన, రాబోవు సమ్మర్ యాక్షన్ ప్లాన్ పైన కూడా చర్చించారు. ముఖ్యంగా గతంలో వచ్చినటువంటి గ్రీవెన్స్ పై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ కూడా తీసుకొని చేయలేనివి అన్ని కూడా అందరికి తెలియజేసి చేయగలిగినవి అన్ని టైం లైన్ లో పెట్టి చేస్తున్నామని, దానిపైన అద్యయనం చేయడం జరుగుతోందని, ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు, రెవెన్యు సదస్సులో వచ్చిన సమస్యలు, రీసర్వే, పి.జి.ఆర్.ఎస్, ముఖ్యమంత్రి, ఇంచార్జ్ మినిస్టర్ జిల్లా అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని అన్నారు.

## పట్టణంలో ప్రజలు ఏ విధమైన ఇబ్బందులు పడకూడదు

**ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు..**
**మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..**
**ప్రజలతో ముఖాముఖి మాట్లాడిన ఎమ్మెల్యే..**
**ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే..**
**సమస్యలు పరిష్కారానికి అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు..**



**బాపట్ల, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పట్టణంలో ప్రజలు ఏ విధంగానూ ఇబ్బందులు పడకూడదని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అధికారులకు విజ్ఞప్తి చేశారు. మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని 2వ వార్డులో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు దైనందిన సమస్యలను నేరుగా పరిశీలించారు ఈ సందర్భంగా ప్రజలతో ఎమ్మెల్యే స్వయంగా ముఖాముఖి మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు చెప్పిన సమస్యలను ఎమ్మెల్యే సానుకూలంగా విన్నారు. ప్రజలు చెప్పిన సమస్యలను తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి ,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు సందు సాంబశివరావు అంకాల శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు తెలుగు దేశం, జనసేన,బిజెపి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మికతనికి బాపట్ల జిల్లా ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల రూరల్ సెక్షన్ పరిధిలో గృహాలు మరియు వాణిజ్య సముదాయాలపై విద్యుత్ శాఖ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో బాపట్ల విద్యుత్ శాఖ ఎస్.ఇ. జి.ఆంజనేయులు మరియు బాపట్ల విద్యుత్ శాఖ ఇ.ఇ జి. భాస్కరరావు విజిలెన్స్ శాఖ అధికారి ఆర్ .విజయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 40 బృందాలుగా ఏర్పడి 1176 గృహ సర్వీసులు, 5 వాణిజ్య సర్వీసులు మరియు 2 పరిశ్రమ సర్వీసులను తనిఖీ చేశారు. వాటిలో 134 సర్వీసులు అనుమతించిన లోడు కంటే అదనపులోడు వాడినందుకు గాను 6.7 లక్షల అపరాధ రుసుం విధించారు .ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎవరైనా విద్యుత్ చౌర్యం చేసినట్లయితే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని అదేవిదంగా వినియోగదారులు తమ అదనపు లోడును 50% రాయితీతో చెల్లించ వచ్చునని తెలిపారు.విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని అలాంటివారి పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు .ఎవరైనా ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే అధికారులకు తెలియపరచాలని సూచించారు .ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు జి. ఆంజనేయులు , శ్రీ జి. భాస్కరరావు మరియు విజిలెన్స్ అధికారి శ్రీ ఆర్ .విజయ్ శ్రీనివాస్ బాపట్ల ఆపరేషన్ ఏ.డి.ఈ టి శ్రీనివాసరావు అదేవిధంగా డివిజన్ పరిధిలోని ఆపరేషన్ ఏ.డి.ఇ లు,ఏఈలు మరియు ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారని బాపట్ల రూరల్ విద్యుత్ రూరల్ ఏఈ వై కోటేశ్వర రావు తెలిపారు.

## అకాల వర్షాలతో దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి




**బద్వేల్ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు నియోజకవర్గం కాశి నాయనమండలం లోని ఇటుకులపాడు, సావి శెట్టిపల్లె పలు గ్రామాలలో లో అకాల వర్షాలతో కూలిన అరటి తోటలను మంగళవారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం వీచిన గాలివానకు కాశి నాయన మండలంలోని అరటి తోటలు ధ్వంసమయ్యాయన్నారు. నిండు కాపుతో ఉన్న చెట్లన్ని నేల పాలు కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు.ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోకపోవడం మరింత బాధ కలిగేస్తుందని రైతులు వాపోయారు. గాలులు వర్షాలకు ఇటుకుల పాడు పలు గ్రామాల్లో రైతులు విలవిలలాడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పర్యటించారు. దెబ్బతిన్న తోటలను పరిశీలించారు వారి బాధలను ఆలకించారు. అండగా ఉంటామని ధైర్యం నింపారు. ప్రభుత్వం తరఫున పరిహారం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని రైతులలో భరోసా నింపారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మండల కన్వీనర్ హనుమంతు రెడ్డి, జిల్లా సెక్రెటరీ యాక్టివేట్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి,సర్పంచ్ శేషయ్య, కృష్ణారెడ్డి, ఆదినారాయణ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి,బాలయ్య, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి గ్రామస్తులు రైతులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన:, మున్సిపల్ కమిషనర్



**బద్వేల్ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి న్యూస్)**బద్వేల్ పురపాలక కార్యాలయం సభా భవనం నందు వార్డ్ అమెనీటిస్ సెక్రెటరీస్ వార్డ్ శానిటేషన్ సెక్రెటరీ నీటి సరఫరా చేయు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించిన మునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహరెడ్డి ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎక్కడ కూడా వాటర్ లీకేజీలు లేకుండా చూడటంతో పాటు నీరు ఎట్టి పరిస్థితుల్లో కలుషితం కాకుండా జాగ్రతలు తీసుకోవాలన్నారు.నీటి సరఫరా చేయి సిబ్బంది తరచుగా క్లోరిన్ టెస్ట్ చేస్తూ అవసరమైన జాగ్రతలు తీసుకుంటూ ఉండాలన్నారు. వాటర్ శాంపిల్స్ తీసి క్లోరిన్ టెస్ట్ లు చేసినప్పుడు మరియు ట్యాంక్ లు శుభ్రంచేసినప్పుడు ఎప్పటికప్పుడు రికార్డు నందు నమోదు చేయాలన్నారు.మునిసిపాలిటీ వాటర్ ట్యాంక్ లు ప్రతి 15 రోజులలో ఒక సారి శుభ్రం చేస్తూ నాణ్యమైన క్లోరినేషన్ వాటర్ను అందజేయాలన్నారు. నీరు సరఫరా చేయు సిబ్బంది నిత్యం తిరుగుతూ కుళాయిల దగ్గర పైప్ జాయింట్ల దగ్గర నీరు లీకేజీ జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు కూడా అవగాహన కల్పించి నీరు వృధా కాకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. అక్రమ కుళాయిలు అన్నీ కూడా రెగ్యులర్ చేయించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘం నందు ప్లాస్టిక్ నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నం 247 తేదీ 04/04/2025 ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను ఏప్రిల్30 , 2025లోపు చెల్లించినచో 5% ఆస్తిపన్నులో రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మునిసిపల్ కమీషనర్ తో పాటు డీఈఈ సుమన్ రెడ్డి,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్. వార్డ్ అమెనీటిస్ సెక్రెటరీస్. వార్డ్ శానిటేషన్ సెక్రెటరీ లు హాజరయ్యారు.

## పట్టణంలోని మూడో వార్డు నందు మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ మేనేజర్ కి సిపిఐ నాయకులు వినతి



**గుంతకల్లు ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):**గుంతకల్లు పట్టణంలో ని మూడవ వార్డు లోని సంతోష్ నగర్,ఆర్డిటి కాలనీ త్రాగునీటి పైపులు మరియు మురికి కాలువలు,వీధిలైట్లు వెయ్యాలని కాలనీ ప్రజలను కలుపుకొని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో మున్సిపల్ మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్రస్వామి సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, మండల కార్యదర్శి రాము రాయల్, బీటీ పకీరప్ప కాలనీ వాసి దేవేంద్ర మాట్లాడుతూ పట్టణంలో మూడో వార్డు సంతోష్ నగర్ చివరి భాగంలో ఉండే ఆర్డిటి కాలనీకి త్రాగునీ లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు,రైల్వే వంతెన కాడ నుంచి వెళ్లడానికి రోడ్డు లేక వీధి దీపాలు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదే విధంగా వారికి అనారోగ్యం వస్తే చూపించుకోవడానికి కనీసం హెల్త్ సెంటర్ గానే లేదు,చిన్నపిల్లలు చదువుకోవ డానికి అంగనవాడి కేంద్రం లేదు,రాజేంద్రనగర్ నగర్ రైల్వే బ్రిడ్జిలో గత 40 సంవత్సరాల క్రితం మూడు ఇంచుల మంచినీటి పైపు లైను వేసినారు ఈరోజు సంతోష్ నగర్,ద్వారకా నగర్, ఆర్డిటి కాలనీకి(ములకల పెంట)తోలు ఫ్యాక్టరీ వెనకాల బాగాన నాలుగు కాలనీలు ఏర్పడినాయి.త్రాగునీటికి చాలా ఇబ్బందికరంగా ఉంది. తోలు ఫ్యాక్టరీ మూతపడడం తో మూడు ఇంచుల పైప్ లైన్ వృధాగా పడి ఉంది పై నాలుగు కాలనీలకు ఈ పైప్లైన్ లింకు చేస్తే నీటి సమస్య తీరుతుంది. అదేవిధంగా వీధిలైట్లు రోడ్లు ఇరువైపులా వేయించాలి కాలనీలో మురికి కాలువలు ఏర్పాటు చేయాలి ఆర్డిటి కాలనీలో నిరుపయోగంగా ఉన్న సిమెంట్ వాటర్ ట్యాంకును ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని పలు సమస్యలపై మరోసారి సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కనీసం ఈసారైనా ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో కాలనీ ప్రజలు అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట వివిధ రూపాలలో నిరసన కార్యక్ర మాలు చేపడతామని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖా కార్యదర్శులు నూర్ భాషా, దాసరి శ్రీనివాసులు,మధు బాబు.లంబానూరు, సంతోష్ నగర్ కాలనీ వాసులు మద్దిలేటి,లక్ష్మీదేవి, శ్రీనివాసులు,లక్ష్మన్న,రమేషు, గోవిందాసు,లక్ష్మీనారాయణ, కంబయ్య,రామన్న,కంబగిరి, నాగరాజు,నాగేంద్ర,రంగమ్మ, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో వింత ఆచారం

**కరీంనగర్ :** శ్రీరామనవమి సందర్భంగా అంతట సీతారాముల కల్యాణం జరిగితే వేములవాడలో వింత వివాహాలు జరిగాయి. రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో సీతారాముల కల్యాణ శుభముహూర్తాన శివపార్వతులు జోగినిలు (ట్రాన్స్ జెండర్స్) శివుడిని పెళ్లి చేసుకున్నారు. ఓవైపు సీతారాముల కల్యాణం జరుగుతుంటే మరోవైపు స్త్రీ పురుష వయోభేదం లేకుండా వేలాదిగా తరలివచ్చిన శివపార్వతులు జోగినీలు, చేతిలో త్రిశూలం, నెత్తిన జిలకర బెల్లం పెట్టుకుని పెళ్లికూతురులా తయారై దేవుడిని పెళ్లి చేసుకున్నారు. త్రిశూలానికి భాషింగం కట్టి, మెడలో రుద్రాక్ష మాల, పసుపు కొమ్ము వేసుకొని ఒకరిపై మరొకరు అక్షంతలు చల్లుకుంటూ తలంబ్రాలు పోసుకుని దేవుడితో పెళ్లైనట్లు భావించారు. వేములవాడలో శ్రీరామనవమికి ఓ ప్రత్యేకత ఉంటుంది. రాజేరాజేశ్వరస్వామి సన్నిధిలో సీతారాముల కల్యాణంతో పాటు శివపార్వతులు జోగినిలు, ట్రాన్స్ జెండర్స్ శివుడిని పెళ్లి చేసుకుంటారు. ఒకే వేదికపై రెండు వివాహ సన్నివేశాలు వేములవాడలో కనిపించడం ప్రత్యేకత. ప్రతి ఏటా శ్రీరామనవమికి కన్నుల పండువలా సీతారాముల కల్యాణంతోపాటు శివపార్వతులు శివుడిని పెళ్లి చేసుకోవడం వింత ఆచారం అనాదిగా కొనసాగుతుంది. వింత ఆచారాన్ని రూపుమాపేందుకు శివపార్వతుల కోసం ప్రత్యేకంగా మహాశివరాత్రి తర్వాత శివ కల్యాణం నిర్వహిస్తున్నప్పటికీ ధారణ చేసుకునే శివపార్వతులు మాత్రం శ్రీరామనవమికే వేములవాడకు వచ్చి దేవుడిని పెళ్లి చేసుకోవడం విశేషం. అనేక దశాబ్దాలుగా సాగుతున్న శివపార్వతుల పెళ్లి విశ్వాసంతో మొదలై, ఆచారంగా పరిణమించింది. జీవనశైలిగా ఇక్కడ దర్శనమిస్తోంది. అలవికాని పేదరికం, తీవ్రమైన అనారోగ్యం, ఎదుగు బొదుగులేని జీవితం, నిరాశావహమైన భవిష్యత్తు వారిని దేవుణ్ణి పెళ్లి చేసుకునేలా చేస్తున్నాయి. వేదికపై ఓవైపు దేవతామూర్తులకు కళ్యాణోత్సవం వైభవంగా సాగుతుంటే, ఆ సన్నిధిలోనే జోగినీలు శివుడిని తమ నాధునిగా భావించి ధారణ చేస్తారు. కేవలం ఈ వివాహం కోసం రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా చత్తీస్గడ్, మహారాష్ట్ర ల నుండి వేలాదిగా భక్తులు తరలివస్తారు. తెలంగాణలోని రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, నిజామాబాద్ ,జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, కొమరం భీం, మంచిర్యాల, ఆదిలాబాద్, జనగామ, వరంగల్, సిద్దిపేట, మెదక్ జిల్లాల నుండి ఎక్కువగా, ఇతర జిల్లాల నుండి సంఖ్య కాస్త తక్కువగా శివపార్వతులుగా మారిన స్రీలు,పురుషులు, పిల్లలు వేములవాడలో జరిగే శ్రీరామ నవమికి తప్పక హాజరవుతారు. సీతారామ చంద్రులకు తలంబ్రాలు సమర్పించే వేళ వేములవాడ రాజన్న సన్నిధిలో శివపార్వతుల వివాహ ఘట్టం తలంబ్రాల వర్షం కురుస్తున్నట్టు మారిపోతుంది. శివపార్వతులు నవమి రోజున శివుడిని తమ భర్తగా భావించి వివాహాన్ని పునరుద్ధరించుకునేందు కోసమే ఇక్కడికి వేల



సంఖ్యలో తరలివస్తారు. శివపార్వతుల వివాహ సమయంలో వారి చేతుల్లోని త్రిశూలం గంటలమోతలు, కల్యాణ వేదిక ప్రాంగణమంతా వర్షపు జల్లుగా కురిసే తలంబ్రాలు, శివసత్తుల పూనకాలు అద్భుత దృశ్యాలు కనిపిస్తాయి. రుద్రాక్షలు మంగళసూత్రాలుగా, కాళ్లకు రాగిమట్టెలు, చేతికి త్రిశూలం ఇచ్చి వీరశైవులు వీరి పెళ్లి తంతును పూర్తి చేస్తారు. రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా సరే.. నవమి నాటికి జోగినిలు వేములవాడ చేరుకుంటారు. శివుడితో ధారణ పేరుతో తమ పెళ్లిళ్లు పునరుద్ధరించుకుంటారు. ఈ సంఖ్య లక్ష వరకు ఉండడం ఆశ్చర్యకరమైన విషయం. సీతారామ కల్యాణానికి ముందే శివపార్వతులు కొత్త దుస్తులు ధరించి, నుదుట పెద్ద బొట్టుతో, తలపై జీలకర్ర బెల్లం, చేతిలో త్రిశూలం, భుజానికి జోలె, అక్షింతలు పట్టుకొని శివుడితో వివాహానికి సిద్ధమవుతారు. ఇందులో వైవాహిక జీవితం గడుపుతున్న వారు కూడా ఉన్నారు. అనారోగ్య కారణాలు, జీవితంలో ఎదురవుతున్న ఇబ్బందులు, ఇతరత్రా సమస్యలు తెలంగాణలో అనేక మందిని శివపార్వతులుగా మార్చడంలో దోహదపడుతున్నాయి. వేములవాడ దేవస్థానంలో శివపార్వతుల పెళ్లి తంతు వీరశైవులు నిర్వహిస్తారు. శివపార్వతులుగా మారేవారికి వీరశైవులు మెడలో రుద్రాక్షను మంగళసూత్రంగా వేస్తారు. కాళ్లకు రాగి మట్టెలు తొడిగి స్త్రీ, పురుష భేదం లేకుండా వారికి చీర కట్టిస్తారు. అనంతరం చేతికి త్రిశూలం ఇచ్చి శివుడితో పెళ్లి జరిపిస్తారు. దీంతో ఆయా స్త్రీ, పురుషులు శివపార్వతులుగా మారినట్టు భావిస్తారు. శివపార్వతులు కనీసం ఐదు ఇళ్లలో, శ్రావణమాసంలో కొన్ని వారాలపాటు భిక్షాటన చేస్తారు. శివుడిని పెళ్లి చేసుకున్న తరువాత శివుడి భార్యగానే కొనసాగుతున్న వారు ఉన్నారు. ఆర్థికంగా, సామాజికంగా మెరుగైన జీవనం గడుపుతున్న వారు, కుటుంబ జీవన వ్యవస్థలో కొనసాగుతున్న వారిలో కొందరు నవమి రోజు వేములవాడ వచ్చి ఈ ధారణ కార్యక్రమంలో పాల్గొంటారు. సీతారాముల కళ్యాణ శుభ ముహూర్తాన శివుడుని వివాహం చేసుకున్నట్లు భావించే శివపార్వతులు సాయంత్రం జరిగే శోభాయాత్ర లో హల్చల్ చేస్తారు. శివపార్వతులు జోగినిలు హిజ్రాలు డిజే సౌండ్స్ తో డప్పు నృత్యాలు చేస్తూ హంగామా సృష్టిస్తారు. రాత్రి పొద్దుపోయే వరకు ఆడి పాడిన శివపార్వతులు మరుసటి రోజు పోచమ్మకు బోనాల సమర్పించి విందు భోజనాలు ఆరగిస్తారు. శివుడిని వివాహం చేసుకున్న శివపార్వతులు రాజన్న సన్నిధిలో మొక్కులు చెల్లించి తిరుగు ప్రయాణం అవుతారు. మహిళలు, పురుషులే కాదు.. లోకజ్ఞానం తెలియని ఆడపిల్లను శివపార్వతులుగా మార్చే శివుడితో పెళ్లి తంతు ప్రక్రియ ధారణ పేరుతో వేములవాడ రాజన్న సన్నిధిలో ఏళ్ల తరబడి సాగిపోతూనే ఉంది. అటు ప్రభుత్వం, ఇటు పోలీసు యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు చిన్నారుల పెళ్ళికి అభ్యంతరాలు చెబుతున్నా, పరిస్థితుల్లో కొంత మార్పు వచ్చిందే తప్ప.. ఆచారం మాత్రం యధావిధిగా కొనసాగుతూనే ఉంది. దైవభక్తితో సాగుతున్న వింత ఆచారం వికృత రూపం దాల్చకుండా ప్రభుత్వం పకడ్బంధీ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# లీగల్ ఫైట్‌కు రెడీ అవుతున్న తెలంగాణ

**హైదరాబాద్ :** ఏపీ సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ సర్కార్ న్యాయపోరాటానికి సిద్ధమైంది. రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్ల ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయించింది. హైదరాబాద్ లోని జలసౌధలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన రెండు ప్రధాన నదుల అనుసంధాన ప్రాజెక్టులైన గోదావరి-బనకచెర్ల లింక్ స్కీం, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (ఆర్ఎల్ఐఎస్)పై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది హైదరాబాద్ లోని జలసౌధలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఇటీవలనే ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై న్యాయనిపుణులు, నీటి పారుదల శాఖ స్టాండింగ్ కౌన్సిల్స్, అడ్వకేట్ జనరల్ తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు 1980 నాటి గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) అవార్డును, 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని (ఏపీఆర్ఏ) నేరుగా ఉల్లంఘిస్తోందన్నారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలైన కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరులోని 1.9 మిలియన్ల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 2020 ఆగస్టులో వైఎస్ జగన్ సర్కార్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్)ను చేపట్టింది. ఈ పథకాన్ని కూడా సవాలు చేయాలని సమావేశం తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. గోదావరి, కృష్ణా నదీ జలాల్లో తమకు రావాల్సిన న్యాయమైన వాటాను కాపాడుకుంటామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ రెండు ఇరిగేషన్ ప్రాజెక్టులు?. నీటి పంపకాల ఒప్పందాలను ఉల్లంఘిస్తున్నాయని చెప్పారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి అవసరాలకు తీవ్ర ముప్పుగా



మారుతాయని చెప్పుకొచ్చారు. సంబంధిత రెగ్యులేటరీ అథారిటీల అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్ ఏకపక్షంగా ప్రాజెక్టులను చేపడుతోందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండబోదని? అక్రమ నిర్మాణాలు, నీటి మళ్లింపును అడ్డుకునేందుకు సుప్రీంకోర్టులో ఈ అంశాన్ని లేవనెత్తుతామని ప్రకటించారు. రూ.80,112 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టులో గోదావరి నది నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్, బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ ద్వారా 200 టీఎంసీల నీటిని రాయలసీమకు మళ్లించాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది. గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానం చేయాలని ప్రతిపాదించింది. పోలవరం లింక్ ప్రాజెక్టును 100 శాతం ప్రభుత్వ ఆధీనంలోని జల హారతి కార్పొరేషన్ పేరుతో స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. కోట్ల వ్యయంతో చేపట్టిన ఆర్ఎల్ఐఎస్ ప్రాజెక్టు ద్వారా సంగమేశ్వరం సమీపంలోని శ్రీశైలం జలాశయం నుంచి రోజుకు మూడు టీఎంసీల నీటిని ఎత్తిపోస్తారు. శ్రీశైలం కుడి ప్రధాన కాలువ (ఎస్ఆర్ఎంసీ)లోకి పంపింగ్ చేసి నాలుగు జిల్లాల్లోని వివిధ సాగునీటి కాలువలకు నీరందించనున్నారు. ప్రాజెక్టుతో తెలంగాణకు తీవ్రస్థాయిలో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంటుందని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే? సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), అపెక్స్ కౌన్సిల్ నుంచి ఆంధ్రప్రదేశ్ తప్పనిసరిగా అనుమతులు పొందలేదని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వీలు కల్పించే ఏపీ విభజన చట్టంలోని సెక్షన్లు 46(2), 46(3)లను ఉపయోగించుకుని కేంద్ర నిధులను పొందేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రయత్నిస్తోందని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. అయితే ఇలాంటి నిబంధనలు చట్టబద్ధమైన అనుమతులు, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను అధిగమించలేవని హెచ్చరించారు.

## విశాఖ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విశాఖపట్నం :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా డుంబ్రిగూడ మండలం, పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామానికి బయలుదేరారు. గిరిజన గ్రామాల అభివృద్ధి నిమిత్తం చేస్తూనే "అడవి తల్లి బాట" కార్యక్రమానికి పెదపాడు గ్రామంలో అయన శ్రీకారం చుడతారు. అంతకు ముందు విమానాశ్రయంలో విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ ఎం.ఎన్.హరేంద్రప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు, యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పోరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ, పార్టీ నేతలు డాక్టర్ సందీప్ పంచకర్ల, పసుపులేటి ఉషాకిరణ్, బోడపాటి శివదత్, భీశెట్టి వసంత లక్ష్మి తదితరులు ఘన స్వాగతం పలికారు

## పోలీసుల అదుపులో అహ్మద్ బాష

**కడప :** మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష సోదరుడు అహ్మద్ భాషా కడప పోలీసుల అదుపులో వున్నట్లు సమాచారం. అహ్మద్ బాషాను కడప పోలీసులు ఆదివారం ముంబై లో అరెస్ట్ చేసారు. సోమవారం ఉదయం భద్రత నడుమ కడపకు తెచ్చారు. నగర శివారులోని పోలీసు శిక్షణ కేంద్రంలో ఆయనను విచారిస్తున్నట్లు సమాచారం

## భార్యపై హత్యాయత్నం చేసిన భర్త

**హైదరాబాద్ :** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో లో దారుణం జరిగింది. ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్య షబానా పర్వీన్ ను బండరాయి తో మోది హత్యకు భర్త బస్రత్ ప్రయత్నించాడు. కొండాపూర్ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి వద్ద ఘటన జరిగింది. దాడి అనంతరం భార్యను నడిరోడ్డు పై వదిలేసి భర్త పరారయ్యాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.


## జల వనరుల శాఖ పై ఎమ్మెల్యే సమీక్ష..



**బాపట్ల, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** వేసవి కాలంలో బాపట్ల నియోజకవర్గంలో చేపట్టే పంట కాలువలు,డ్రెయిన్స్ ల ఆధునికరణ పనుల పై ఇరిగేషన్ అధికారులు మరియు నీటి సంఘాల కమిటిలతో బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించింది అని అన్నారు. కనీసం కాలువలో పార మట్టి గాని,గుర్రపు డెక్క గాని ఏమి తీయలేదు అని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే నీటి సంఘాల కమిటీలు ఏర్పాటు చేసి నిరంతరం రైతులు అవసరాలు తెలుసుకుని దానికి తగట్టుగా అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు ప్రణాళికలు సిద్ధం చేసి రైతుల కోసం పాటుపడుతుంది అని అన్నారు. అదేవిధంగా బాపట్ల నియోజకవర్గం లో టెండర్లు పిలిచిన పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో జలవనురుల శాఖ సూపరడెంట్ ఇంజనీర్ వెంకటరత్నం గారు మరియు డిఈలు, ఏఈలు, నీటి సంఘల ప్రెసిడెంట్ లు, వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేద్దాం

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** ప్రత్తిపాడు మండలం చింతలూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గిరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ ను చేయడమే లక్ష్యంగా పని చేద్దామని నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు.

## హైదరాబాద్‌లో బీజేపీ వెర్సస్ ఎంఐఎం..

**కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతు ఎవరికి..?**

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో లోకల్‌బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల వేడి రాజుకుంది. పువ్వు పార్టీ-పతంగి పార్టీ సై అంటే సై అంటున్నాయి. చివరి నిమిషంలో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలోకి దిగింది బీజేపీ.. గెలిచేందుకు తగినంత బలం లేకపోయినా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తామని కొద్దిరోజుల క్రితమే ప్రకటించిన బీజేపీ నేతలు.. నామినేషన్ల చివరి రోజు అభ్యర్థిని ప్రకటించింది. పార్టీ నేత గౌతమ్‌రావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దింపింది. పార్టీ కార్యకర్తగా ఉన్న తనకు ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం దక్కిందని.. ఈ ఎన్నికల్లో తాము ఎలా గెలుస్తామో ముందు ముందు తెలుస్తుందని గౌతమ్ రావు అన్నారు. పార్టీ నేతలతో కలిసి నామినేషన్ దాఖలు చేశారుమరోవైపు గౌతమ్‌రావు ఎంపికపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో అభ్యర్థులే లేరా అని ప్రశ్నించారు. అధిష్ఠానానికి సీనియర్లు, కార్యకర్తలు కనబడలేదా ? అని కామెంట్ చేశారు. అయితే గౌతమ్‌రావు అభ్యర్థిత్వంపై అభ్యంతరం వ్యక్తం చేసిన రాజాసింగ్‌తో మాట్లాడతామని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారుమరోవైపు ఈ ఎమ్మెల్సీ ఎన్నికతో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫెవికాల్ బంధం బట్టబయలైందని ఆరోపించారు కేంద్రమంత్రి బండి సంజయ్. మొన్న డీలిమిటేషన్‌తో ఏకమైన ఈ రెండు పార్టీలు.. పార్లమెంట్‌లో వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశాయన్నారు. లేటెస్ట్‌గా మజ్లిస్‌ను గెలిపించేందుకు ఈ రెండు పార్టీలు ఎన్నికలకు దూరంగా ఉన్నాయని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు ఇదే నిదర్శనమన్నారు.

ఎంఐఎం అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హసన్

ఎంఐఎం తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హసన్ నామినేషన్ దాఖలు చేశారు. గతంలో ఎమ్మెల్సీ, కార్పొరేటర్‌గా పనిచేసిన మిర్జా.. మరోసారి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఇక ఈ ఎన్నికల్లో తమ గెలుపు లాంఛనమే అని ఎంఐఎం ధీమా వ్యక్తం చేసింది.


మొత్తం 112 మందికి ఓటు హక్కు

ఈ ఎమ్మెల్సీ ఎన్నికల బరి నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ తప్పుకోవడంతో పోటీ ఎంఐఎం, బీజేపీ మధ్యే ఉండబోతోంది. ఈ ఎన్నికల్లో మొత్తం 112 మంది నేతలకు ఓటు హక్కు ఉంది. ఇందులో 81 మంది కార్పొరేటర్లు, 15 మంది ఎమ్మెల్యేలు, 9 మంది ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్సీలు ఉన్నారు. ఇక పార్టీలవారీగా బలాబలాలు చూస్తే కాంగ్రెస్‌కు 14, ఎంఐఎంకు 49, బీఆర్ఎస్‌కు 24, బీజేపీకి 25 సభ్యుల బలం ఉంది. ఈ ఎన్నికకు సంబంధించిన పోలింగ్ ఏప్రిల్ 23న జరగనుంది.

## పేరుకు రైజింగ్ స్టేట్..కానీ వైద్య సేవలకు దిక్కులేదు

**విజయవాడ :** ఏపీ పేరుకు రైజింగ్ స్టేట్..కానీ వైద్య సేవలకు దిక్కులేదు. పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానిది అంతులేని నిర్లక్ష్యం. ఆరోగ్య శ్రీ సేవల కింద రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటు. గత 9 నెలలుగా పూర్తి స్థాయిలో బకాయిలు విడుదల చేయకుండా, వైద్య సేవలు ఆపేదాక చూడటం అంటే, ఆరోగ్యశ్రీ పై సర్కారుకున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమౌతుందని అన్నారు. పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే ఇదంతా. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచే, ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీగా మారింది. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యింది. వైద్య సేవలను విస్తృత పరుస్తామని.. వైద్యానికి గ్లోబల్ సిటీగా చేస్తామని, గొప్పలు చెప్పే చంద్రబాబు గారు.. ముందు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయండని అన్నారు.

ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టినా అవి చెల్లించాల్సిన బాధ్యత మీదే అని తెలుసుకోండి. వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలవండి. తక్షణం వైద్య సేవలను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోండి. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కింద వైద్యం అందక ఏ ఒక్కరూ మృతిచెందినా, అవి కూటమి ప్రభుత్వం చేసిన హత్యలే అవుతాయని గుర్తుపెట్టుకోండి. పేదవారి ఆరోగ్యానికి సంజీవనిలా మారిన ఆరోగ్య శ్రీ పథకానికి, ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.






# ఖతర్నాక్‌గా క్లీవేజ్ షోతో హీటెక్కిస్తున్న అమైరా దస్తూర్

## ప్రభాస్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టబోయిన రామ్ చరణ్..

### క్యాచ్ పట్టిన పవన్ కళ్యాణ్

లమెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన తాజా చిత్రం పెద్ది. ఈ మూవీ బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతుంది. శ్రీరామనవమి సందర్భంగా మూవీకి సంబంధించిన గ్లింప్స్ విడుదల చేశారు. ఇందులో చరణ్ డైలాగ్స్‌తో పాటు ఆయన పర్‌ఫార్మెన్స్ అదిరిపోయింది. ఏదైనా నేలమీద ఉన్నప్పుడే చేసేయ్యాలి.. పుడాతామా ఏంటి మళ్లీ అంటూ ఉత్తరాంధ్ర యాసలో రామ్ చరణ్ చెప్పే డైలాగ్స్ కేక పుట్టించాయి.ముఖ్యంగా గ్లింప్స్ చివర్లో రామ్ చరణ్ కొట్టిన సిక్స్ షాట్ మాత్రం హైలెట్ అని చెప్పాలి. రామ్ చరణ్ క్రీజ్ వదిలి ఫ్రంట్ ఫుట్ వచ్చి హ్యాండిల్ ను నేలకు కొట్టి మళ్లీ లేచి బంతిని బలంగా కొట్టడం గ్లింప్స్‌కి హైలైట్ అని చెప్పాలి. ఇది మెగా అభిమానులకి మంచి ఫీస్ట్‌గా మారింది. అయితే ఈ షాట్ వీడియోకు రకరకాలుగా క్రియేటివ్ వీడియోస్ చేస్తూ షేర్ చేస్తున్నారు. . తాజాగా ఓ నెటిజన్ షేర్ చేసిన క్రియేటివ్ వీడియో అదిరిపోయింది. ప్రభాస్ బౌలింగ్‌లో రామ్ చరణ్ బ్యాటింగ్ చేయగా, దాన్ని పవన్ కళ్యాణ్ క్యాచ్ పట్టుకున్నట్టు చేసిన ఓ మీమ్ తెగ వైరల్ అవుతుంది. ముగ్గురు హీరోలు ఒకే ఫ్రేములో కనిపించే సరికి ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవు. ఇక ఇదిలా ఉంటే రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' సినిమాపై మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. కాని ఈ సినిమా డిజాస్టర్ అయింది. ఇప్పుడు "పెద్ది" సినిమాపై మెగా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఫస్ట్ షాట్ పేరిట వచ్చిన గ్లింప్స్ ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. 2026 మార్చి 27న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఉప్పెన ఫేం బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఏఆర్ రెహమాన్ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.చిత్రంలో రామ్ చరణ్ మాస్ అవతార్‌లో కనిపించనున్నాడు. రంగస్థలం తర్వాత తిరిగి రామ్ చరణ్ మాస్ లుక్‌లో కనిపించిన సినిమా ఇదే కావడంతో మూవీపై అంచనాలు ఏర్పడ్డాయి.



## ఉంటానో మధ్యలోనే తీసేస్తారో అనుకున్నా..

టాలీవుడ్ లో తెలుగమ్మాయిలు చాలా తక్కువ. ఉన్నవాళ్లలో కూడా రెగ్యులర్ సినిమాలు చేసేవాళ్లు ఇంకా తక్కువని చెప్పొచ్చు. రీసెంట్ గా 'మ్యాడ్ స్క్వేర్'లో లైలా పాత్రలో కనిపించిన అలరించిన ప్రియాంక జవాల్కర్ తెలుగు బ్యూటీనే. అనంతపురంలో పెరిగిన ఈమె.. తాజాగా ఓ ఇంటర్వ్?యరీలో మాట్లాడుతూ కెరీర్ ప్రారంభంలో అనుభవాల్ని పంచుకుంది. 'నేను సినిమాల్లో ప్రయత్నిస్తున్నానని మా ఇంట్లో తెలుసు. అలా నాకు విజయ్ దేవరకొండ 'ట్యాక్సీవాలా'చిత్రంతో అవకాశమొచ్చింది. అయితే వారం రోజుల షూటింగ్ అయ్యేంత వరకు ఎవరికీ ఈ విషయం చెప్పలేదు. గీతా ఆర్ట్స్ లాంటి పెద్ద సంస్థలో నా మొదటి సినిమా. అసలు ఉంటానో మధ్యలోనే తీసేస్తారో అని భయంగా ఉండేది.' 'అందుకే షూటింగ్ మొదలైన వారం వరకు ఈ సినిమాలో నేనే హీరోయిన్ ఎవరికీ చెప్పలేకపోయా. కాస్త నమ్మకం రాగానే ఇంట్లో చెప్పాను. అప్పుడు వాళ్లు కూడా సంతోషపడ్డారు. తర్వాత అందరికీ చెప్పుకొన్నాను' అని ప్రియాంక చెప్పుకొచ్చింది. షార్ట్ ఫిల్మ్ తో కెరీర్ మొదలుపెట్టిన ప్రియాంక.. 2017లో 'కలవరమాయే' మూవీతో హీరోయిన్ అయింది. కానీ ట్యాక్సీవాలా చిత్రంతో గుర్తింపు వచ్చింది. తర్వాత ఎస్ఆర్ కల్యాణ మండపం, తిమ్మరుసు, టిల్లు స్క్వేర్ తదితర చిత్రాలు చేసింది. కాకపోతే ఈమెకు పెద్దగా గుర్తింపు రాలేదు.

## 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగు ట్రైలర్ విడుదల

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగు ట్రైలర్ వచ్చేసింది. మైత్రి మేకర్స్ బ్యానర్‌లో వై రవిశంకర్, నవీన్ యేర్నేని ఈ మూవీని నిర్మించారు. ఏప్రిల్ 10న ఈ చిత్రం విడుదల కానుంది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిష నటించారు. ఇప్పటికే 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మూవీ తమిళ్ వర్షన్ ట్రైలర్ విడుదలైంది. ఏకంగా 35 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి ట్రెండింగ్‌లో ఉంది. ఫ్యాన్స్‌కు నచ్చే భారీ యాక్షన్ సీన్లు ఈ మూవీలో ఉన్నట్లు తెలుస్తోంది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com